
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

రాజన్న సిరిసిల్ల

5★★★ జిల్లా వార్తలు

ఆదివారం 26 అక్టోబరు 2025



ఎరువు..బరువు



- యాసంగికి ముందే పెరిగిన ధరలు
- యూరియా మినహా బస్తాకు రూ.50కి పైగా పెరుగుదల
- జిల్లాలో యాసంగి సాగు 1.82 లక్షల ఎకరాలు
- ఎరువుల వినియోగం సుమారుగా 42733 మెట్రిక్ టన్నులు

(ఆంధ్రజ్యోతి సిరిసిల్ల)

ఖరీఫ్ సాగులో ఎరువుల కొరతతో అష్టకష్టాలు పడ్డ రాజన్న సిరిసిల్ల జిల్లా రైతులకు యాసంగి సీజన్‌పై ఆందోళన మొదలైంది. వ్యవసాయంలో పెట్టుబడుల భారం రోజురోజుకు పెరుగుతుండడంతో ఇబ్బందులు పడుతున్న రైతులకు యాసంగి ఆరంభంలోనే పెరుగుతున్న ఎరువుల ధరలు ఆందోళనకు గురి చేస్తున్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాలో గత యాసంగిలో 1.82 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేశారు. ఇందులో వరి ప్రధాన పంటగా 1.78 లక్షల ఎకరాల్లో సాగు చేశారు. ఇందుకోసం 42733 మెట్రిక్ టన్నుల ఎరువులు ఉపయోగిస్తారు.

యూరియా మినహా అన్నీ..

యూరియా మినహా అన్ని రకాల కాంప్లెక్స్ ఎరువుల ధరలు పెరుగుతున్నాయి. ఇప్పటికే పెరుగుదలపై డీలర్లకు కంపెనీలు సమాచారం ఇచ్చా యి. రాజన్న సిరిసిల్ల జిల్లా రైతులకు యాసంగి భారం ముందే మొదలైనట్లుగా భావిస్తున్నారు. డీఏపీ ధర ప్రస్తుతం పాత ధర 50 కిలోల బస్తాకు రూ 1350 అలాగే ఉంది. మిగతా ఎరువుల బస్తాలపై రూ 25 నుంచి రూ 100 వరకు పెరిగాయి. 20:20:13 ప్రస్తుతం రూ 1350 నుంచి రూ 1400లకు చేరింది. 14:35:14 ప్రస్తుతం రూ 1850 నుంచి రూ 1900లకు, 20:20:13 ప్రస్తుతం రూ 1350 నుంచి రూ 1400లకు చేరింది. 10:26:26 ప్రస్తుతం రూ.1800 నుంచి రూ 1825లకు, 20:20:0.13 ప్రస్తుతం రూ 1300 నుంచి రూ 1375లకు, 24:24:00 ప్రస్తుతం రూ 1800 నుంచి రూ 1900లకు, 16:16:0 ప్రస్తుతం రూ.1600 నుంచి రూ 11650లకు, 28:28:0 ప్రస్తుతం రూ 1800 ఉంది. యాసంగిలో కాంప్లెక్స్ ఎరువుల వినియోగం ఎక్కువగానే ఉంటుంది. దీంతో రైతులకు అదనంగా ఆరు కోట్ల వరకు భారం పడే అవకాశం ఉంది. ప్రస్తుతం డీలర్ల వద్ద పాత నిల్వలు ఉండడంతో గతంలో ఉన్న ధరలకే విక్రయిస్తున్నారు యాసంగిలో వినియోగించే ఎరువులకు మాత్రం పెరిగిన ధరలతోనే వస్తాయని కంపెనీలు చెబుతున్నాయి. ముడి సరుకుల ధరలు పెరగడంతోనే ఎరువులపై పడ్డ భారం రైతులు మోయాల్సి వస్తుంది.

యాసంగి సాగునీటికి డోకా లేదు..

అల్పపీడన ప్రభావంతో కురిసిన వర్షాలు రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రాజెక్టులు, చెరువులు, కుంటలకు జలకళ తెచ్చాయి. భూగర్భ జలాలు పెరిగి బోరు బావుల్లో సమృద్ధిగా నీళ్లు చేరాయి. దీంతో రైతులు యాసంగిలో వరి సాగును పెంచుకునే అవకాశం ఉంది. ఇప్పటివరకు జిల్లాలో సాధారణ వర్షపాతం 791.9 మిల్లీమీటర్లకు 872.7మిల్లీమీటర్ల వర్షం కురిసింది. జిల్లాలో 13 మండలాలు ఉండగా ప్రస్తుతం 9 మండలాల్లో సాధారణ వర్షపాతం ఉండగా ఇల్లంతకుంట, ముస్తాబాద్, గంభీరావుపేట, కోనరావుపేట మండలాల్లో అధిక వర్షపాతం నమోదైంది, దీంతో యాసంగి పంటలకు సాగునీటి డోకా లేదని రైతులు ఆశాభావంతో ఉన్న ఉన్నారు.

జాతీయ పురస్కారానికి ఎంపిక

ఎల్లారెడ్డిపేట, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండలం సింగారం గ్రామంలోని బాల సాహితీవేత్త వాసరవేణి పర్శరాములు జాతీయ వాగ్దేవి పురస్కారానికి ఎంపికయ్యారు. ఆయన బాల సాహిత్యంలో చేసిన వివిధ రచనలు, పరిశోధనలను గుర్తించిన జాతీయ తెలుగు సారస్వత పరిషత్తు వారు ఎంపిక చేశారు. ఈనెల 26న హైదరాబాద్‌లో పర్శరాములు పురస్కారం అందుకోనున్నారు. ఆయన ఎంపికపై రచయితలు శంకరయ్య, రమేశ్, మహేందర్, నీలకంఠం, తిరుపతి, దేవరాజు హర్షం వ్యక్తం చేశారు.

మిగిలిపోయిన సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

ముస్తాబాద్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో 2025-26 సంవత్సారానికి 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు మిగిలి ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఉదయ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. టీజీ సెట్ ఉత్తీర్ణత పొందిన విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు. పరీక్ష రాయని విద్యార్థులకు డ్రా పద్ధతిలో సీట్లు కేటాయించబడుతాయని ఆసక్తిగల విద్యార్థులు ఈనెల 29వ తేదీలోగా అందించాలని శనివారం కోరారు.

ప్లాస్టిక్ అనర్థాలపై అవగాహన

కోనరావుపేట, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): కోనరావుపేట మండలం మర్తనపేట మార్గదర్శి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ప్లాస్టిక్ వాడకంపై వినూత్న కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ వేషధారణలతో ఆటపాటలతో ప్లాస్టిక్ భూతంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చిరంజీవి, హెచ్ఎం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో ఉండి సేవలందించాలి

- టెలీకాన్ఫరెన్‌లో ఇన్‌చార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్

- ఖరీఫ్ సీజన్ పంట ఉత్పత్తుల కొనుగోలుపై సమీక్ష



మాట్లాడుతున్న గరిమా అగర్వాల్

సిరిసిల్ల కలెక్టరేట్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): ఖరీఫ్ సీజన్ సందర్భంగా రైతులకు అధికారులు అందుబాటులో ఉండి సేవలు అందించాలని ఇన్‌చార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో శనివారం ఖరీఫ్ సీజన్ నేపథ్యంలో జిల్లాలోని డీఆర్డీవో, డీసీవో, డీసీఎస్‌వో, డీసీఎంఎస్, మార్క్‌ఫెడ్, మార్కెటింగ్ శాఖ, మెప్మా తదితర వ్యవసాయ తదితర శాఖల అధికారులతో ఇన్‌చార్జి కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వరి, పత్తి, మక్కల ఇతర పంటల సాగు, దిగుబడి కొనుగోలు కేంద్రాలకు వస్తుందని వివరించారు. ఆయా శాఖల అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలని, అన్ని వసతులు కల్పించాలని ఆదేశించారు. రైతులు పంట ఉత్పత్తులకు మద్దతు ధర పొందేలా అవగాహన కల్పించాలని సూచించారు.

పెట్రోల్ బంక్‌లో దివ్యాంగులకు ఉపాధి కల్పన అభినందనీయం

సిరిసిల్ల కలెక్టరేట్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : సిరిసిల్ల అర్బన్ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్‌లో దివ్యాంగులకు ఉపాధిని కల్పించడం అభినందనీయమని ఇన్‌చార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. కలెక్టరేట్‌లో శనివారం పెట్రోల్ బంక్‌లో పనిచేస్తున్న దివ్యాంగులు ఇన్‌చార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్‌ను కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

అటవీ జంతు గణనను పకడ్బందీగా చేపట్టాలి

- జిల్లా అటవీ శాఖ అధికారి బాలమణి



అవగాహన కల్పిస్తున్న డీఎఫ్‌వో బాలమణి

ఎల్లారెడ్డిపేట, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): అటవీ జంతు గణనను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా అటవీ శాఖ అధికారి బాలమణి అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం హరిదాస్‌నగర్ గ్రామ శివారులోని అర్బన్ పార్కులో అటవీ జంతువుల గణనపై శనివారం క్షేత్రస్థాయి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ శాఖ అధికారి బాలమణి మాట్లాడుతూ అటవీప్రాంతాల్లో సంచరించే జంతువుల జాడలను గుర్తించి లెక్కించాలని అన్నారు. లెక్క పక్కాగా ఉండాలని అన్నారు. నవంబరు 20 నుంచి 26వరకు వివిధ అటవీప్రాంతాల్లో నియమించిన సిబ్బంది లెక్కింపును చేపట్టి నివేదికలను సమర్పించాలని సూచించారు. లెక్కించే విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్వోలు హరిప్రసాద్, ఖలీలొద్దిన్, డీఎఫ్ఆర్వో మోహన్‌లాల్, జిల్లాలోని అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి పనులపై గ్రామ సభ

వీర్నపల్లి(ఎల్లారెడ్డిపేట), అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): వీర్నపల్లి మండలం కంచర్ల గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ఉపాధిహామీ పథకం పనులపై శనివారం గ్రామసభను నిర్వహించారు. గ్రామంలో చేపట్టనున్న పనులపై చర్చించారు. 2025-2026 సంవత్సరానికి సంబంధించిన పనులను గుర్తించి ప్రణాళికలను సిద్ధం చేశామని పేర్కొన్నారు. ఈజీఎస్ నిధులతో గ్రామాభివృద్ధితో పాటు కూలీలకు పని కల్పించనున్నామని అన్నారు. ఈ సమావేశంలో ఈజీఎస్ టీఏ గంగాధర్, పంచాయతీ కార్యదర్శి వెన్నెల, సిబ్బంది, స్థానికులు, కూలీలు పాల్గొన్నారు.

మాస్టర్ ప్లాన్ పకడ్బందీగా అమలు చేయాలి

- ఇన్‌చార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్



మాట్లాడుతున్న ఇన్‌చార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్

సిరిసిల్ల, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి):సిరిసిల్ల మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ పకడ్బందీగా అమలుచేయాలని ఇన్‌చార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో అమృత్ 2.0 పథకం కింద సిరిసిల్ల మున్సిపాలిటీలో మాస్టర్ ప్లాన్ అమలుకు మొదటి కన్సల్టేటివ్ వర్క్‌షాప్‌పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్ మాట్లాడుతూ జీఐఎస్ సాంకేతికత ఆధారంగా బేస్ మ్యాప్స్, ల్యాండ్‌యూజ్ మ్యాప్, మాస్టర్‌ప్లాన్‌లు, అర్బన్ జియో-పోర్టల్ సిరిసిల్ల మున్సిపాలిటీ అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. ఇప్పటికే సర్వే ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో డ్రోన్ సర్వే పూర్తిచేయడంతో పాటు, సోషియో ఎకనామిక్ సర్వే నిర్వహించినట్లు వెల్లడించారు. జిల్లాలో వివిధ శాఖల అధికారులు సంబంధిత వివరాలు మొత్తం అందజేయాలని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో ఆయా శాఖల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి పనులకు చేసిన ప్రణాళికల వివరాలు అందించాలన్నారు. మాస్టర్ ప్లాన్ అమలుతో మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్యం, తాగునీరు, డ్రైనేజీలు, రోడ్లు, విద్యుత్‌వంటి మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయని వివరించారు. వారం రోజుల్లోగా వివిధ శాఖల జిల్లా అధికారులు సంబంధిత డేటా, ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి, భవిష్యత్తులో చేపట్టాల్సిన పనుల వివరాలు అందజేయాలని సూచించారు. మాస్టర్ ప్లాన్ అమలులో సంబంధిత అధికారులందరూ భాగస్వామ్యమవ్వాలని పేర్కొన్నారు. సమావేశంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జీఐఎస్ హబ్ డీటీసీపీ ప్రాజెక్ట్ డైరెక్టర్ అశ్వినీయాదవ్, డీటీసీపీవో వరంగల్ ఏడీ జ్యోతి, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, డీటీసీపీవో అన్సారి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

సిరిసిల్ల టౌన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : శ్రీనివాస్ మిత్రుల సమ్మేళనాన్ని విజయవతం చేయాలని తెలంగాణ శ్రీనివాస్‌ల సేవా సమితి జిల్లా నాయకులు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రెండు సంవత్సరాల క్రితం తెలంగాణ శ్రీనివాస్‌ల సేవా సమితి ఒక వ్యక్తి ఆలోచనతో పుట్టి మరో వ్యక్తి ఆలోచనతో అంకురార్పన పోసుకుందన్నారు. దైవత్వం శ్రీనివాస్, కూర్పూరి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో శాతవాహన యూనివర్సిటీ సమీపంలోని ఫంక్షన్ హాల్‌కు ద్వితీయ వార్షికోత్సవంలో భాగంగా శ్రీనివాస్ పేరున్న మిత్రులందరు ద్వితీయ వార్షికోత్సవం శ్రీనివాస్‌ల మిత్రుల ఆత్మీయ సమ్మేళనానికి జిల్లాలోని శ్రీనివాస్‌లు పాల్గొన్నాలని కోరారు. ఈ సమావేశంలో మోర శ్రీనివాస్, సాక్షి శ్రీనివాస్, కామారుపు శ్రీనివాస్, నాగుల శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్, బొద్దుల శ్రీనివాస్, మాదాసు శ్రీనివాస్, కుసుమ శ్రీనివాస్ పాల్గొన్నారు.

సదరం శిబిరాలను నిర్వహించాలి - సెర్ప్ సీఈవో దివ్యదేవరాజన్ | 8 | న్యాయపరమైన సేవలను వినియోగించుకోవాలి..

నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి

- క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు లేకుండా చూడాలి - ఇన్‌చార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్



పెద్దూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్

సిరిసిల్ల రూరల్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని తేమ శాతం ఆధారంగా, నిబంధనల ప్రకారం కొనుగోలు చేయాలని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్ ఆదేశించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు తప్పనిసరిగా కొనుగోలు కేంద్రాలను సందర్శించి, రైతులకు అవగాహన కల్పించాలన్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధి పెద్దూర్‌లో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్ క్షేత్ర స్థాయిలో సందర్శించి, కేంద్రంలో రైతుల సౌకర్యార్థం చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. 17 శాతం తేమ రాగానే ఆలస్యం చేయకుండా కొనుగోళ్లు ప్రారంభించాలని అధికారులు, నిర్వాహకులను ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తడవకుండా అవసరమైన టార్పాలిన్‌లను అందుబాటులో ఉంచాలని, క్షేత్రస్థాయిలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు తమ పరిధిలోని కొనుగోలు కేంద్రాలను తప్పకుండా సందర్శించి, రైతులకు వచ్చే సందేహాలను నివృత్తి చేస్తూ, అన్ని అంశాలపై అవగాహన కల్పించాలని అన్నారు. కొనుగోలు కేంద్రంలోని రిజిస్టర్‌లను పరిశీలించి, వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. ట్యాబ్ ఎంట్రీలో తప్పులు దొర్లకుండా చూడాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, అధికారులు ఎవరి బాధ్యతలు వారు సక్రమంగా నిర్వహిస్తే ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా పూర్తవుతుందని పేర్కొన్నారు.

ఈ సందర్శనలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీవో వెంకటేశ్వర్లు, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చంద్రప్రకాష్, తహసీల్దార్ మహేష్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, మెప్మా ఏవో మీర్జా ఫసాహత్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘించి వైద్యం అందిస్తే చర్యలు



తనిఖీలు నిర్వహిస్తున్న జిల్లా వైద్యాధికారి రజిత

ఎల్లారెడ్డిపేట, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): పల్లెల్లో ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి పీఎంపీలు వైద్యం అందిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్యాధికారి రజిత హెచ్చరించారు. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లగుండారంలోని ఓ పీఎంపీ క్లీనిక్‌ను శనివారం ఆమె తనిఖీ నిర్వహించారు. గ్రామంలోని బాలమణి- దేవేందర్ దంపతుల కొడుకు శివాన్షు స్థానిక ఓ కిరాణ కొట్టులో కొనుగోలు చేసిన తినుబండారాన్ని తిని ఈనెల 24న అస్వస్థతకు గురయ్యాడు. వాంతులు, శరీరంపై దద్దుర్లు రావడంతో స్థానిక ఓ పీఎంపీ వద్దకు తీసుకెళ్లారు. ఫుడ్ పాయిజన్ కావడం వల్ల అస్వస్థతకు లోనయ్యాడని సిరిసిల్లకు తరలించాలని సూచించారు. కుటుంబ సభ్యులు బాలుడు శివాన్షును సిరిసిల్లలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం అందించారు. పీఎంపీ చికిత్స వల్ల బాలుడు అస్వస్థతకు లోనయ్యాడనే ఆరోపణల నేపథ్యంలో జిల్లా వైద్యాధికారి రజిత రాచర్లగుండారంలోని క్లీనిక్‌ను పరిశీలించి మూసివేయించారు. పీఎంపీలు ప్రాథమిక చికిత్స అందించాలని పేర్కొన్నారు. సిరిసిల్లలో చికిత్స పొందుతున్న బాలుడు శివాన్షును పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశామని తెలిపారు. ఆరోగ్యం నిలకడగా ఉందని, ఎలాంటి ఆందోళన చెందాల్సి అవసరం లేదని జిల్లా వైద్యాధికారి రజిత అన్నారు. ఆమె వెంట జిల్లా వ్యాధి నిరోధక టీకా అధికారి సంపత్, మహేశ్, సిబ్బంది ఉన్నారు.

క్రీడా ప్రాంగణంలో ధాన్యం పోయకూడదని ఆందోళన

- యువకులు, రైతుల మధ్య వాగ్వాదం

వీర్నపల్లి(ఎల్లారెడ్డిపేట), అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): వీర్నపల్లి మండలం మద్దిమల్లతండాలోని క్రీడా ప్రాంగణంలో ధాన్యం పోయకూడదని పేర్కొంటూ యువకులు శనివారం ఆందోళనకు దిగారు. అక్కడకు తరలిస్తున్న ధాన్యాన్ని అడ్డుకున్నారు. ధాన్యం ఆరబెడితే ఏమవుతుందని రైతులు ప్రశ్నించడం వల్ల ఇరు వర్గాల నడుమ తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న తహసీల్దార్ ముక్తార్‌పాషా, ఎఫ్ఎస్‌వో రంజిత్, పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. క్రీడా ప్రాంగణంలో ధాన్యం ఎలా పోస్తారని యువకులు నిలదీశారు. ఇరు వర్గాలను శాంతింపజేయడానికి అధికారులు ప్రయత్నించారు. తాము ధాన్యం పోయనీయబోమని తేల్చి చెప్పారు. దాంతో ఆ స్థలం అటవీ శాఖకు సంబంధించినదని అందులో మొక్కలు నాటుతామని అధికారులు స్పష్టం చేయడంతో సమస్య సద్దుమణిగింది.

పకడ్బందీగా ఎస్ఐఆర్ ఓటర్ జాబితా

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి



వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఇన్‌చార్జి కలెక్టర్, అధికారులు

సిరిసిల్ల కలెక్టరేట్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : ఎస్ఐఆర్ ఓటర్ జాబితాను పకడ్బందీగా సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి ఆదేశించారు. సిరిసిల్ల జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో శనివారం వీడియోకాన్ఫరెన్స్‌లో హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి ఓటర్ జాబితాల తయారీపై జిల్లా ఇన్‌చార్జీ కలెక్టర్‌తో సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ 2002లో చేసిన ఎస్ఐఆర్‌తో 2025 స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతంగా పూర్తిచేయాలని సూచించారు. ఎస్ఐఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002ఎస్ఐఆర్ డేటాను 2025 ఎస్ఎస్ఆర్ డేటాతో పరిశీలించాలన్నారు. ఆ తర్వాతనే ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధ్రువీకరించాల్సి ఉంటుందన్నారు. ఎస్ఐఆర్ జాబితా రూపకల్పన అధికారికంగా ప్రారంభం కాగానే అవసరమైన మేర ఎన్యూమరేటరీ ఫారాలను అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ప్రింట్ చేసుకుని సంబంధిత పోలింగ్ బూత్‌లకు పంపిణీ చేయాలన్నారు. ప్రతి ఇంటికి రెండు ఫారాల చొప్పున బీఎల్‌వోల దగ్గర అందుబాటులో పెట్టాలని ఆదేశించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్‌వో డిప్యూటీ తహసీల్దార్‌లు, బీఎల్‌వో, సూపర్‌వైజర్‌లతో రెగ్యూలర్‌గా సమావేశాలు నిర్వహించాలని ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకుని ఎస్ఐఆర్ చేపట్టేలా కార్యాచరణ తయారు చేయాలని తెలిపారు. జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ సూచనల ప్రకారం ఎస్ఐఆర్‌ను పకడ్బందీగా తయారు చేసేందుకు చర్యలు చేపడుతామని వివరించారు. ఈ సమావేశంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, వేములవాడ ఆర్డీవో రాధాబాయి, తహసీల్దార్‌లు మహేష్‌కుమార్, విజయప్రకాష్‌రావు, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, ఎన్నికల సెక్షన్ అధికారి రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లాలో ఆరుగురి బలవన్మరణం

ఉమ్మడిజిల్లాలో ఆరుగురు బలవన్మరణం చెందారు. వీరిలో ముగ్గురు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోగా, ఇద్దరు గడ్డి, పురుగు మందు తాగి, మరొకరు బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే..

ఉరి వేసుకొని అంగన్‌వాడీ టీచర్..


పరిమళ(ఫైల్)

చందుర్తి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్యసమస్యలతో పాటు ఆర్థిక ఇబ్బందులతో అంగన్వాడీ టీచర్ ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన రాజన్నసిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం సనుగులలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సనుగుల గ్రామానికి చెందిన గొట్టే పరిమళ(36) దేవునితండా గ్రామపంచాయతీ పరిధిలో అంగన్‌వాడీ టీచర్‌గా పనిచేస్తోంది. కొంతకాలంగా అనారోగ్య సమస్యతో పాటు ఆర్థిక ఇబ్బందులు పడుతున్న పరిమళ మనస్తాపానికి గురై శనివారం ఉదయం ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి భర్త నరేష్ ఆర్టీసీ అద్దెబస్సు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులతో ఒకరు..

సిరిసిల్ల క్రైం, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల పట్టణంలోని పెద్దూరులోగల డబుల్ బెడ్‌రూం ఇంటిలో షేక్ అహ్మద్(57) అనే వ్యక్తి శనివారం తెల్లవారుజామున ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు తెలిపినవివరాల ప్రకారం.. పెద్దూరు గ్రామ శివారులో ఉన్న డబుల్‌బెడ్‌రూం బ్లాక్‌నంబర్ 18ఇళ్లలో షేక్‌అహ్మద్, జుబేదా దంపతులు నివాసం ఉంటారు. వీరికి సంతానం లేదు. ఇటీవల షేక్‌అహ్మద్ కాలుకు తీవ్రగాయం కావడంతో అనారోగ్యం పాలయ్యాడు. అనారోగ్యంతో పాటు ఆర్థికఇబ్బందుల కారణంగా షేక్ అహ్మద్ తీవ్ర మనస్థాపంచెంది భార్య నిద్రిస్తుండగా తెల్లవారుజామున 2 గంటలకు ఇంట్లో ఉరివేసుకొని బలవన్మరణానికి ఒడిగట్టాడు. ఈ సంఘటనపై భార్య జుబేదా ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ సీఐ కె కృష్ణ తెలిపారు.

అనారోగ్యంతో వృద్ధుడు..

శంకరపట్నం, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): శంకరపట్నం మండలం ఎరడపల్లి గ్రామంలో ఓ వృద్ధుడు అనారోగ్య సమస్యలు తట్టుకోలేక ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎరడపల్లి గ్రామానికిచెందిన రిటైర్డ్ సింగరేణిఉద్యోగి కనకం రాజయ్య(67) కొంతకాలంగా తాగుడుకు బానిసై అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. ఆస్పత్రిలోవైద్యం చేయించుకున్నా వ్యాధులు నయం కాకపోవడంతో జీవితంపై విరక్తిచెంది శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి పెద్దకుమారుడు కనకం సంపత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

జీవితంపై విరక్తిచెంది వృద్ధురాలు..

సారంగాపూర్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో మనస్థాపానికి గురై సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామంలో బావిలో దూకి గాజెంగి జమున(60) అనే వృద్ధురాలు ఆత్మహత్య చేసుకుంది. స్థానికులు, ఎస్సై గీత వెల్లడించిన వివరాల మేరకు జమున కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. ఈ క్రమంలో తీవ్ర మానసిక క్షోభకు గురై జీవితంపై విరక్తిచెంది శనివారం వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఆమెకు భర్త రాజేశం, కుమారుడు రాజు ఉన్నారు. కుమారుడు రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై గీత పేర్కొన్నారు.

భార్య కాపురానికి రావడం లేదని భర్త..


రాంకీ(ఫైల్)

కోల్‌సిటీ, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): గోదావరిఖని మార్కండేయకాలనీలో నివాసముండే గంధం రాంకీ(29) భార్య కాపురానికి రావడం లేదనే మనస్తాపంతో గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు వన్‌టౌన్ పోలీసులు పేర్కొన్నారు. రాంకి భార్య కుటుంబ కలహాలతో పుట్టింట్లో ఉంటుంది. ఈనెల 20వ తేదినరాత్రి గడ్డిమందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకోగా చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతిచెందినట్టు వన్‌టౌన్ పోలీసులు పేర్కొన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ రాజయ్య పేర్కొన్నారు.

పురుగుల మందు తాగి ఒకరు..


లక్ష్మిరాజం(ఫైల్)

కరీంనగర్ క్రైం, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్‌లోని రాఘవేంద్రనగర్‌కు చెందిన వడ్లకొండ లక్ష్మిరాజం(64) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని కరీంనగర్ వన్‌టౌన్ పోలీసులు తెలిపారు. శుక్రవారం రాత్రి భోజనంచేసి ఇంట్లో నిద్రించిన లక్ష్మిరాజంను శనివారం ఉదయం అతడి భార్య నిద్రలేపేందుకు వెళ్లింది. నోటి నుంచి నురగులు రావడం, పక్కనే పురుగుల మందు బాటిల్ ఉండడం గుర్తించింది. వెంటనే స్థానిక ఆర్‌ఎంపీతో పరీక్ష చేయించగా అప్పటికే మృతి చెందినట్లు వెల్లడైంది. లక్ష్మిరాజం ఇంటిపక్కన ఉన్న ఓ కుటుంబంలోని సుదర్శన్, సరోజన దపంతులు వారి కూతురు, కొడుకు, దుడ్డెల శ్రీధర్, మున్సి పల్ ఏసీపీ వేణు, టీపీబీవో సయ్యద్‌ఖాదర్ తనచావుకు కారణమంటూ సూసైడ్ లెటర్ రాసి తనజేబులో పెట్టుకున్నాడు. వారి వేధింపులతోనే తనభర్త మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్నాడని, వారిపై చర్యలు తీసుకోవాలని లక్ష్మిరాజం భార్యవడ్ల కొండశారద పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కోర్టు ఆదేశాలతోనే నోటీసులు జారీ


కరీంనగర్ టౌన్: నగరపాలకసంస్థ పరిధిలోని రాఘవేంద్రనగర్ కాలనీలో ఆత్మహత్య చేసుకున్న వి.లక్ష్మిరాజం సూసైడ్ నోట్‌పై మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ డీసీపీ, ఏసీపీ, టీపీ ఎస్, టీపీబీవోతో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆరా తీశారు. అనంతరం డీసీపీ పేరుతో పత్రికా ప్రకటన విడుదల చేశారు. కోర్టు ఆదేశాలతోనే నోటీసులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. తనఇంటి పక్కన ఉన్న లక్ష్మిరాజం సెట్ బ్యాక్‌లేకుండా ఇంటిని నిర్మించారని, దీనిపై చర్య తీసుకోవాలంటూ కాలనీకి చెందిన సుదర్శన్ ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. నిబంధనల మేరకు శారద, ఆమె భర్త లక్ష్మి రాజంకు షో కాజు నోటీసు జారీ చేశా మని, నిబం ధనలకు విరు ద్ధంగా ఏర్పా టు చేసిన కిటి కీలను తొలగించాలని ఆదేశాలిచ్చామని తెలిపారు. తన ఇంటివైపు నిబంధనలకు విరు ద్ధంగా కిటికీలు ఏర్పాటు చేశారని మరో ఫిర్యాదు చేసినా పట్టిం చుకోలేదంటూ సుదర్శన్ హైకోర్టులో పిటీషన్ వేశారని, దీంతో లక్ష్మిరాజం కు షోకాజు నోటీసు జారీ చేశామని పేర్కొ న్నారు. కోర్టు ఉత్తర్వుల మేరకు 22ఆగస్టు 2025న నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన కిటికీలను తొలగించినట్లు తెలిపారు. లక్ష్మిరాజం విషయంలో పూర్తిగా నిబంధనలకు లోబడి చర్యలు తీసుకున్నామని డీసీపీ ప్రక టనలో పేర్కొన్నారు.



పత్తి కొనుగోళ్లలో సీసీఐ కొత్త నిబంధనలు

● యాప్‌ను ఇలా వాడాలి..

సీసీఐ పత్తి కొనుగోళ్లను కపాస్ కిసాన్ యాప్ ద్వారా చేపడుతుంది. రైతులు తమ ఆండ్రాయిడ్ ఫోన్లలో కపాస్ కిసాన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఆ తరువాత మొబైల్ నంబర్‌తో లాగిన్ కావాలి. పేరు, భూమి వివరాలు, పత్తి పంట విస్తీర్ణం, పట్టదారు పుస్తకం, ఆధార్ కార్డు ఫొటోలను అప్‌లోడ్ చేయాలి. యాప్‌లో వివరాలను పొందుపరిచిన తరువాత వ్యవసాయ శాఖ రైతు పంటను, విస్తీర్ణాన్ని ధ్రువీకరించాల్సి ఉంటుంది. రైతు రిజిస్ట్రేషన్ పూర్తి కాగానే యాప్‌లో అప్రూవల్ వస్తుంది.



యాప్‌లో వివరాలు

● కపాస్ కిసాన్ యాప్ కీలకం
● స్లాట్ బుక్ చేసుకొని పత్తిని మిల్లుకు తీసుకుపోవాలి

చొప్పదండి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): పత్తి కొనుగోళ్లలో సీసీఐ పలు మార్పులు తీసుకువచ్చింది. గతానికి భిన్నంగా ఈసారి యాప్‌లో స్లాట్ బుక్ చేసుకొని పత్తిని మిల్లుకు తీసుకుపోవాల్సి ఉంటుంది. స్లాట్ బుక్ చేసుకోకుంటే పత్తిని కొనరు. గతంలో రైతులు నేరుగా సీసీఐ కొనుగోలు కేంద్రానికి పత్తిని తీసుకువచ్చి అమ్ముకునేవారు. వ్యవసాయ శాఖ నమోదు చేసే పంటల వివరాల్లో పత్తి విస్తీర్ణం ఉంటే సరిపోయేది. ప్రస్తుతం పత్తి కొనుగోళ్లను యాప్ ద్వారానే చేపట్టాలని సీసీఐ నిర్ణయించింది. దీంతో రైతులు ఆందోళన, అయోమయానికి గురైతున్నారు.

మూడు రోజుల ముందు స్లాట్ బుక్

రైతులు కపాస్ కిసాన్ యాప్‌లో తమ సమీప వ్యవసాయ మార్కెట్, జిన్నింగ్ మిల్లును ఎంచుకోవాలి. పత్తి విక్రయానికి స్లాట్ తేదీలు కనిపిస్తాయి. పత్తి విక్రయానికి స్లాట్‌ను మూడు రోజుల ముందు బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. బుక్ చేసిన తేదీన జిన్నింగ్ మిల్లుకు రైతు పత్తిని తీసుకుపోవాలి. అప్పుడే సీసీఐ పత్తిని కొంటుంది. స్లాట్ బుక్ చేసుకోకుంటే కొనుగోలుకు అవకాశం లేదని అధికారులు చెబుతున్నారు.

ఆందోళనలో రైతులు

పత్తిని సాగు చేసిన రైతులు సీసీఐ తీసుకొచ్చిన కొత్త నిబంధనలతో ఆందోళన చెందుతున్నారు. కపాస్ కిసాన్ యాప్‌పై వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పిస్తున్నప్పటికీ రైతులు అయోమయానికి గురవుతున్నారు. ఆండ్రాయిడ్ ఫోన్ లేని రైతులు ఏమి చేయాలో పాలుపోని స్థితిలో ఉన్నారు. అన్ని ఉన్న రైతులు అవగాహన లేక యాప్‌లో తమ వివరాలను నమోదు చేయలేక పోతున్నారు. కౌలు రైతులకు యాప్‌లో ఎలాంటి స్థానం లేకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. బహిరంగ మార్కెట్‌లో పత్తి ధర బాగా పడిపోగా మద్దతు ధర కోసం సీసీఐకి పత్తి అమ్ముకోవాల్సిన సందర్భంలో యాప్ ద్వారా కొనుగోళ్ల రైతులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.



కపాస్ కిసాన్ యాప్ కరపత్రం

పేకాట స్థావరంపై దాడి

● ఐదుగురిపై కేసు

ధర్మపురి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామంలో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను శుక్రవారం రాత్రి పోలీసులు అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.1,16,000నగదు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. జగిత్యాల సీసీఎస్ సీఐ శ్రీనివాస్, ధర్మపురి పోలీసులు సంయుక్తంగా దాడిచేసి ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదుచేశారు. జూదం ఆడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, కఠినచర్యలు తీసుకుంటామని సీఐ శ్రీనివాస్ హెచ్చరించారు. దాడులు కొనసాగుతాయని ఆయన తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

సుల్తానాబాద్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నర్సయ్యపల్లి గ్రామస్టేజీ వద్ద శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మోయలావణ్య(43) మృతిచెందింది. కుటుంబ సభ్యులు, పోలీసులుతెలిపిన వివరాల మేరకు.. మంచిర్యాల జిల్లా మందమర్రిలో ఉండే లావణ్య తల్లి స్వగ్రామం ఎలిగేడు మండలం బుర్హాన్ మియాపేటకు వచ్చింది. తల్లి అనారోగ్యంతో బాధపడుతూ కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా రోజు ఆహారం తీసుకు వెళుతుం డేది. శనివారం రాత్రికూడా భోజనం తీసుకువెళ్లేందుకు సుల్తానాబాద్ మండలం నర్సయ్యపల్లి స్టేజీ వద్దకు వచ్చింది. కరీంనగర్ వెళ్లేందుకు రోడ్డు దాటుతున్న క్రమంలో పెద్దపల్లి నుంచి కరీంనగర్ వైపు వెళుతున్న కారు వేగంగా ఢీకొట్టడంతో లావణ్య అక్కడిక్కడే మృతిచెందింది. విషయం తెలుసుకున్న ఎస్ఐ శ్రావణ్ కుమార్, పోలీస్ సిబ్బంది వివరాలు సేకరించి, మృతదేహాన్ని సుల్తానాబాద్ ఆసుపత్రికి తరలించారు.

మీడియా ముసుగులో బెదిరింపులకు పాల్పడిన వ్యక్తి అరెస్ట్

వేములవాడ క్రైం, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): మీడియా ముసుగులో బెదిరింపులకు పాల్పడిన వేములవాడకు చెందిన ఎన్ రాజు అనే వ్యక్తిని శనివారం అరెస్ట్ చేశామని టౌన్ సీఐ వీరప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. వేములవాడ పట్టణం అగ్రహారం గ్రామానికి చెందిన బొమ్మెల మహిపాల్ అనే వ్యక్తి వృత్తిపరంగా ఒగ్గు కళాకారుడు. పూజలతో పాటు మూలికా వైద్యం ద్వారా జీవనోపాధి పొందుతున్నాడు. ఈనెల11న వేములవాడకు చెందిన కరుణాకర్, ఎన్ రాజులు మహిపాల్‌కు ఫోన్‌చేసి 30ఇవ్వాలని లేకుంటే పేపర్‌లో రాస్తామని బెదిరించారు. దీంతో భయభ్రాంతులకు గురైన మహిపాల్ ఈనెల 14న ఫోన్‌పే ద్వారా రూ.10వేలు చెల్లించాడు. అయినప్పటికీ మిగతా రూ.20 వేలు ఇవ్వాలని బెదిరించారు. ఈ మేరకు బాధితుడు మహిపాల్ ఫిర్యాదు మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసి ఈనెల 16న కరుణాకర్‌ను రిమాండ్‌కు తరలించగా, పరారీలో ఉన్న రాజును అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించామని సీఐ తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ల బీభత్సం..

● మండేపల్లిలో ఎల్లమ్మ కమాన్‌కు ఢీ.. ● విద్యుత్తు సర్వీస్ వైరు, మీటరు ధ్వంసం
● ఆందోళనకు దిగిన గ్రామస్థులు

తంగళ్లపల్లి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): ఇసుక ట్రాక్టర్లు తంగళ్లపల్లి మండలం మండేపల్లి గ్రామంలో బీభత్సం సృష్టించాయి. కోపోద్రిక్తులైన గ్రామస్థులు ఇసుక ట్రాక్టర్లను అడ్డుకుని ధర్నాకు దిగారు. వివరాల్లోకి వెళితే.. మండలంలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం మండేపల్లి శివారులోని మానేరునది నుంచి ఇసుక తరలించడానికి అనుమతి ఇచ్చారు. రెండు రోజులు పాటు ఇసుక ట్రాక్టర్లకు అనుమతి ఇవ్వగా మానేరు నది నుంచి ఇసుకను తరలిస్తున్న క్రమంలో ట్రాక్టర్ ఎల్లమ్మ దేవాలయం కమాన్‌కు ఢీకొట్టడంతో శిలాఫలకం ధ్వంసం అయ్యింది. ఇసుకను తరలిస్తున్న మరోట్రాక్టర్ పెద్ది ఎల్లవ్వ ఇంటికి సరఫరా విద్యుత్తు లైనుతోపాటు మీటర్‌ను ధ్వసం చేసింది. దీంతో విద్యుత్తు వైర్లు తెగి రోడ్డుపై ప్రమాదకరంగా ఉన్నాయి. విద్యార్థులు పాఠశాలకు వెళ్లే సమయంలో విద్యుత్తువైరు ప్రమాదకరంగా పడిఉండడంతో గ్రామస్థులు ఆగ్రహానికి గురై ఎల్లమ్మ కమాన్ వద్ద ఇసుక ట్రాక్టర్లను అడ్డుకొని ధర్నాకు దిగారు. విషయం తెలుసుకున్న ఆర్ఐ దినేష్, ఎస్ఐ ఉపేంద్రచారి సిబ్బందితో చేరుకుని సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. ఇసుక రవాణాకు అనుమతులు ఇవ్వమని హామీ ఇస్తేనే ఆందోళన విరమి స్తామని తేల్చిచెప్పారు. ఢీకొట్టిన ట్రాక్టర్లపై చర్యలు తీసుకుం టామని, ఇకముందు ఇసుక రవాణాకు అనుమతులు ఇవ్వబోమని తహసీల్దార్ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.


ధర్నా చేస్తున్న గ్రామస్థులతో మాట్లాడుతున్న పోలీసులు, రెవెన్యూ అధికారులు

అదుపు తప్పి పొలాల్లోకి దూసుకెళ్లిన ట్రాక్టర్

● డ్రైవర్‌కు గాయాలు

వీర్నపల్లి(ఎల్లారెడ్డిపేట), అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): వీర్నపల్లి మండలం లాల్‌సింగ్ తండా గ్రామ శివారులు శనివారం అదుపు తప్పి వ్యవసాయ పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ సంఘటనలో మండలంలోని రంగంపేటకు చెందిన వాహన డ్రైవర్ రాములు గాయాలపాయ్యాడు. ప్రత్యక్ష సాక్షుల కథనం మేరకు.. అడవిపదిర గ్రామంలో వరిపంటను కోసి ధాన్యం ట్రాక్టర్‌లో లాల్‌సింగ్‌తండాలోని కొనుగోలు కేంద్రానికి తరలించాడు. తిరిగివస్తున్న క్రమంలో ట్రాక్టర్ అదుపు తప్పి డ్రైవర్ రాములుకు గాయాలయ్యాయి. రాములును 108 వాహనంలో ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

తేనెటీగల దాడిలో 10మందికి గాయాలు


ముఖంపై గాయాలతో భూమారావు

కొడిమ్యాల, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలోని శ్మశానవాటికలో తేనెటీగల దాడిలో శనివారం 10 మందికి గాయాలయ్యాయి. గ్రామానికి చెందిన కలకుంట్ల అమ్మాయి (70) అనే వృద్ధురాలు మృతి చెందగా ఆమె అంత్యక్రియలకు హాజరైన బంధువులపై తేనెటీగలు దాడి చేశాయి. శ్మశానవాటికలో వృద్ధురాలి కాటికి నిప్పు పెట్టగానే తేనెటీగలు ఒక్కసారిగా లేచి దాడిచేయగా అక్కడున్న వారు తలో దిక్కు పరుగులు పెట్టారు. పెగడపల్లి మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన తూకుంట్ల భూమారావుకు అధిక గాయాలు కాగా కొడిమ్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స అందించారు.

చిన్నారిపై కుక్కల దాడి


గాయపడిన చిన్నారి

కోల్‌సిటీ, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): గోదావరిఖని ఇందిరా నగర్‌లో నివాసముండే సహస్ర(4)అనే చిన్నారిపై శనివారం వీధి కుక్కలు దాడి చేశాయి. ఇంటిముందు ఆడుకుంటున్న చిన్నారిపై వీధి కుక్కల గుంపు దాడి చేయడంతో ముఖంపై తీవ్ర గాయాలయ్యాయి. చిన్నారిని గోదావరిఖని జనరల్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తు న్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వీధి కుక్కల బెడద తీవ్రమైంది. వీధి కుక్కలు బెడద తీవ్రమై చిన్నారులు బయటకు రావాలంటేనే భయపడే పరిస్థితి ఏర్పడింది.

రైతులకు అండగా కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

● మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ


ఇల్లంతకుంటలో మక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ఇల్లంతకుంట, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): రైతులకు అండగా నిలువాలనే లక్ష్యంతో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మార్కెట్‌కమిటీ కార్యాలయంలో శనివారం మక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అత్యధిక గ్రామాలలో ఇప్పటికే వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు కొనసాగుతున్నాయని, మొక్కజొన్న రైతుల కోసం ఇల్లంతకుంటలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పత్తిరైతుల కోసం సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నిబంధనల ప్రకారం ధాన్యం తీసుకవచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం రుణమాఫీ, పెట్టుబడి సాయం అందించడంతో పాటు సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎమ్‌సీ చైర్మన్ ఐరెడ్డి చైతన్య మహేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు ప్రసాద్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అయిలయ్య, మాజీఏఎమ్‌సీ చైర్మన్ మామిడి సంజీవ్, వ్యవసాయాధికారి సురేష్‌రెడ్డి, ఏఈఓ గంగ, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు. మండల కేంద్రానికి చెందిన అంతటి రామచంద్రం అనే అయ్యప్ప భక్తుడిని ఎమ్మెల్యే సత్కరించారు. రామచంద్రం 60రోజులలో 1400కిలోమీటర్ల పాదయాత్ర చేసి శబరిమలకు చేరుకున్నాడు. మండలకేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో నిర్మించాలని భావిస్తున్న మరుగుదొడ్ల వల్ల వ్యాపారస్థులకు ఇబ్బందిగా మారే అవకాశ ఉన్నందున మరో ప్రదేశానికి మార్చాలని ఎమ్మెల్యేకు పలువురు విన్నవించారు.

బైక్‌పై 120 పెండింగ్ చలాన్లు

కరీంనగర్ క్రైం, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్‌లో ట్రాఫిక్ పోలీసుల తనిఖీల్లో 120పెండింగ్ చలాన్‌లు, రూ.29560 జరిమానా ఉన్న ద్విచక్రవాహనాన్ని గుర్తించారు. శనివారం నగరంలోని కమాన్‌వద్ద కరీంనగర్ ట్రాఫిక్‌రిజర్వు ఇన్‌స్పెక్టర్ కుమారస్వామి ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. గణేష్‌నగర్‌కు చెందిన కట్కోజుల కిరణ్‌కుమార్ ద్విచక్రవాహనం(హోండా షైన్, టీఎస్ 22 7090)పై రాంగ్‌రూట్‌లో వెళ్తుండగా పట్టుకున్నారు. వివరాలు తనిఖీ చేయగా ఆ బైక్‌పై ఏకంగా 120పెండింగ్ చలాన్‌లు వాటికి సంబంధించి మొత్తం 29,650రూపాయలు జరిమానా ఉన్నట్లు గుర్తించారు. దీంతో బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు.


బైక్‌తో ఆర్ఐ కుమారస్వామి, బైక్ యజమాని కిరణ్‌కుమార్

ప్రమాదవశాత్తు బావిలో పడి రైతు మృతి


అనిల్(ఫైల్)

వేములవాడ రూరల్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): ఓ రైతు ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి మృతిచెందిన సంఘటన వేములవాడరూరల్ మండలం ఫాజుల్‌నగర్ గ్రామంలో జరిగింది. గ్రామస్థులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కిసరి అనిల్(45) అనే రైతు వ్యవసాయ పనుల నిమిత్తం బావి వద్దకు వెళ్లాడు. ప్రమాదవశాత్తు ఆయన బావిలో జారి పడ్డాడు. శనివారం ఉదయం అనిల్ కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు వెతకగా బావిలో పడినట్లు గుర్తించారు. గ్రామస్థులు మృతదేహాన్ని బావినుంచి బయటకు తీశారు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అనుమానాస్పద స్థితిలో రైతు మృతి


లక్ష్మారెడ్డి(ఫైల్)

ఓదెల, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొలనూర్‌లో శనివారం గీట్ల లక్ష్మారెడ్డి(65) అనే రైతు అనుమానాస్పదంగా మృతి చెందాడు. లక్ష్మారెడ్డికి మూడు ఎకరాల వ్యవసాయ భూమిఉండగా లంబాడ తండాకు చెందినవ్యక్తి కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నాడు. శనివారం 3గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లిన లక్ష్మారెడ్డి పొలంవద్ద మృతిచెంది ఉన్నాడని గ్రామస్థులు తెలిపారు. కొన్ని రోజుల నుంచి మద్యానికి బానిసైనట్లు సమాచారం. జీవితంపై విరక్తిచెంది పొలంవద్ద ఉరివేసు కొని మృతి చెంది ఉంటాడని గ్రామస్థులు పేర్కొంటున్నారు. మృతుడికి భార్య విజయ, ఇద్దరు కొడుకులు ఉన్నారు. ఒకరు ఆర్మీలో ఉద్యోగం చేస్తుండగా, మరొకరు ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నారు. ఇప్పటి వరకు ఎలాంటి ఫిర్యాదు పోలీసులకు అందలేదు.

ఇరువురి ఘర్షణ.. పరస్పరం ఫిర్యాదులు

కోరుట్ల, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): కోరుట్ల పట్టణంలోని అల్లమయ్యగుట్ట ప్రాంతంలో శనివారం తాజా మాజీకౌన్సిలర్, మాజీ కౌన్సిలర్ భర్త మధ్య ఘర్షణ జరిగింది. గతంలో ఆప్రాంతంలో నివాసం ఉంటున్న కొంతమంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల స్థలాలను ప్రభుత్వం కేటాయించింది. ఆ స్థలంలో కొందరు వ్యక్తులు చదునుచేసి ప్లాట్‌లుగా ఏర్పాటుచేయడానికి ప్రయత్నించగా తాజా మాజీకౌన్సిలర్ పెర్లసత్యం కొంతమందితో అక్కడికి చేరుకొని పరిశీలించారు. విషయం తెలుసుకున్న మాజీకౌన్సిలర్ భర్తసదుల వెంకటస్వామి అక్కడికి చేరుకొని పేర్ల సత్యంతో వాగ్వాదానికి దిగాడు. ఈక్రమంలో పేర్ల సత్యం, వెంకటస్వాములు పరస్పరం దాడి చేసుకోగా వెంకటస్వామికి గాయాలయ్యాయి. దీంతో ఇద్దరు కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో పరస్పరం ఫిర్యాదు చేసుకున్నారు. కోరుట్ల సీఐ సురేష్‌బాబు, ఎస్ఐ చిరంజీవి సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

ఎస్‌యూలో బీ ఫార్మసీ స్పాట్ అడ్మిషన్లు

గణేశ్‌నగర్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): శాతవాహన విశ్వవిద్యాలయం ఎల్‌ఎండీ క్యాంపస్‌లోని ఫార్మసీ కళాశాలలో బీఫార్మసీ మొదటి సంవత్సరం మిగిలిన సీట్ల భర్తీకి ఈ నెల 27వ తేదీన స్పాట్ అడ్మిషన్లు చేపట్టనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీశైలం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఉదయం 10 గంటలకు ఉజ్వల పార్కు సమీపంలోని ఫార్మసీ కళాశాలలో హాజరు కావాలని పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఎక్కడా అడ్మిషన్ తీసుకోని వారికి అవకాశం ఉంటుందని, అభ్యర్థులు ఇంటర్మీడియెట్ వరకు టీసీతో సహా అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఎప్‌సెట్ ర్యాంకు కార్డుతో హాజరు కావాలని సూచించారు. ఎప్‌సెట్ అర్హులు లేని పక్షంలో ఇతరులకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. స్పాట్ అడ్మిషన్ల ద్వారా ప్రవేశం పొందిన విద్యార్థులకు ప్రభుత్వం నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌కు అర్హత ఉండదన్నారు. సంవత్సరానికి రూ.31,000 ఫీజు చెల్లించాలని తెలిపారు. వివరాలకు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ www.satavahana.ac.in లో సంప్రదించాలని సూచించారు.

మీల్స్ ఆన్ వీల్స్...



అల్పాహారం పంపిణీ చేస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు


రెండేళ్లుగా పేదలకు అల్పాహారం అందిస్తున్న లయన్స్‌క్లబ్

కళ్యాణ్‌నగర్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): సామాజిక సేవలో భాగంగా రామగుండం లయన్స్ క్లబ్ ఎంతో మందికి సేవలందిస్తోంది. పేదలకు, విద్యార్థులకు, చేతులు, కాళ్లు కోల్పోయిన వారికి అవయవాలు, కంటి వైద్య శిబిరాలు, శస్త్ర చికిత్సలు, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తారు. వీటితోపాటు లయన్స్‌క్లబ్ రెండు సంవత్సరాలుగా మీల్స్ ఆన్ వీల్స్ అనే కార్యక్రమం ద్వారా ఎందరో పేదలకు అల్పాహారం అందిస్తూ ఆకలిని తీరుస్తోంది. ఈ కార్యక్రమం 2023 అక్టోబరు 7న ప్రారంభించగా రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుని విజయవంతంగా ముందుకు సాగుతుంది. గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ఓల్డ్ అశోక థియేటర్ వద్ద మీల్స్ ఆన్ వీల్స్ అల్పాహారం అందిస్తున్నారు.

దీనికి కొందరు దాతలు ముందుకు రావడంతో నిరంతరం కొనసాగుతోంది. నిత్యం ఓల్డ్ అశోక థియేటర్ వద్ద వివిధ ప్రాంతాల నుంచి వచ్చే కూలీలు రోజూ ఇక్కడ అల్పాహారం తిని వివిధ పనులకు వెళుతుంటారు. అంతేకాకుండా ఎవరైనా ఆకలితో ఉన్నా ఇక్కడికి వచ్చి అల్పాహారం తిని వెళుతుంటారు. గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అటెండర్ల సౌకర్యార్థం కూడా అల్పాహారం అందజేస్తున్నారు. ఎండ, వాన, చలిని లెక్క చేయకుండా లయన్స్‌క్లబ్ సభ్యులు రోజు 8గంటలకు వాహనం ద్వారా తీసుకు వచ్చి పేదల కడుపులను నింపడంపై పలువురు వారిని అభినందిస్తున్నారు. రామగుండం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు, వివిధ పాఠశాలల్లో పేద విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగుల పంపిణీ, కాళ్లు, చేతులు కోల్పోయిన వారికి కృత్రిమ అవయవాలను అందజేస్తున్నారు. 15రోజులకు ఒక సారి ఏదో ఒక సామాజిక కార్యక్రమం తీసుకుంటూ ముందుకు వెళుతున్న లయన్స్‌క్లబ్ ఇటీవల 50సంవత్సరాలను పూర్తి చేసుకున్నది.

అల్పాహార ప్రక్రియ నిరంతర కొనసాగింపు...

మల్లికార్జున్, లయన్స్‌క్లబ్ జోన్ చైర్మన్



పేదల కడుపు నింపడమే లక్ష్యంగా మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమం చేపట్టి రెండు సంవత్స రాలు పూర్తయ్యింది. ఓల్డ్ అశోక్ టాకీస్ వద్ద మొదటిసారిగా అల్పాహారాన్ని ప్రారంబించాం. రోజుకు 250 నుంచి 300మంది వరకు అల్పాహారం అందిస్తున్నాం. మరో రెండు సెంటర్లను ఎంపిక చేసుకుని పేదల కడుపును నింపడం కోసం ప్రయత్నాలు సాగిస్తున్నాం.

2న ఉమ్మడి జిల్లాలో శ్రీచైతన్య స్కాలర్‌షిప్ టెస్ట్

గణేశ్‌నగర్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): వచ్చే నెల 2న పదోతరగతి విద్యార్థులకు శ్రీచైతన్య ఐఐటీ, జేఈఈ, మెయిన్స్, నీట్ అకాడమీ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా స్కాలర్ షిప్ టెస్ట్ నిర్వహించనున్నట్లు విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్‌రెడ్డి తెలిపారు. శనివారం నగరంలో స్కాలర్ షిప్ టెస్ట్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతిభ, ఆర్థిక స్థోమత లేని పేద విద్యార్థులకు ఐఐటీ-జేఈఈ మెయిన్స్, నీట్, ఎప్‌సెట్ శిక్షణతో పాటు కార్పొరేట్ స్థాయిలో ఇంటర్ విద్యను అందించాలని శ్రీచైతన్య విద్యాసంస్థ ద్వారా స్కాలర్ షిప్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల ప్రతిభ ఆధారంగా 100 శాతం వరకు ఫీజు రాయితీతో కూడిన విద్యను, బహుమతులను అందించనున్నట్లు చెప్పారు. మొదటి బహుమతి ల్యాప్‌టాప్, 2నుంచి 10వ ర్యాంకు వారికి ట్యాబ్స్ అందజేయనున్నట్లు చెప్పారు. పరీక్ష నవంబరు 2వ తేదీన ఉదయం 10 గంటల నుంచి 11:30 వరకు ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వివరాలను నవంబరు 1వ తేదీ లేదా అంతకుముందే విద్యార్థులకు తెలియజేయనున్నట్లు చెప్పారు. పరీక్షకు హాజరైన విద్యార్థుల కోసం కూడా లక్కీ డ్రా నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇందులో మొదటి బహుమతిగా ఎస్ఈడీ టీవీ, రెండో బహుమతిగా సైకిల్, మూడో బహుమతిగా మొబైల్ ఫోన్‌ను ప్రోత్సాహకంగా అందజేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు https://forms.gle/rVc2mTjFDDwrdYna9 లింక్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. వివరాలకు ఫోన్ :9848587584, 9912349038, 9000993705 నంబర్లలో సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో శ్రీచైతన్య డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి, జూనియర్ కళాశాలల డీన్ జగన్ మోహన్ రెడ్డి, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్‌లు ఏజీఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్‌రెడ్డి

బీసీ ఫెడరేషన్ కులాల సమితి ముఖ్య నాయకుల సమావేశం

ఇల్లందకుంట, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఎస్సార్ మినీ ఫంక్షన్‌హాల్‌లో శనివారం ఉమ్మడి జిల్లా బీసీ ఫెడరేషన్ కులాల సమితి ముఖ్యనాయకుల సమావేశం ధర్మాల శంకర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు బెల్లాపు దుర్గారావు మాట్లాడుతూ 2019లో బీసీ 11 కులాల ఫెడరేషన్, కార్పొరేషన్లు కో-ఆపరేషన్ సొసైటీలకు సబ్సిడీ దరఖాస్తులను తీసుకొని లబ్ధిదారులకు గత ప్రభుత్వం ఒక్క రూపాయి ఇవ్వలేదన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ లబ్ధిదారులకు సబ్సిడీ బడ్జెట్ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో యుగేందర్, సదానందం, కిరణ్‌కుమార్, రవీందర్, చంద్రమౌళి, మల్లేశం, కిషన్, లింగయ్య, సాయికృష్ణ, రమేష్ పాల్గొన్నారు.

నేడు ఉమ్మడి జిల్లాస్థాయి ఎస్‌జీఎఫ్ జిమ్నాస్టిక్స్ జూడో ఎంపిక పోటీలు

కరీంనగర్ స్పోర్ట్స్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం ఉమ్మడి జిల్లాస్థాయి జూడో, జిమ్నాస్టిక్స్ ఎంపిక పోటీలను నిర్వహించనున్నారు. జిల్లా కేంద్రంలోని ప్రాంతీయ క్రీడా పాఠశాలలో అండర్-17 విభాగంలో బాలబాలికలకు జూడో పోటీలను నిర్వహించనున్నారు. అలాగే అండర్-14, 17 బాలబాలికల విభాగాల్లో జిమ్నాస్టిక్స్ పోటీలను ప్రాంతీయ క్రీడా పాఠశాలలో నిర్వహించనున్నట్లు జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య ప్రధాన కార్యదర్శి బాషబోయిన వేణుగోపాల్ తెలిపారు. పోటీల్లో పాల్గొనుటకు ఆసక్తిగల క్రీడాకారులు సంబంధిత ధృవపత్రాలతో ఉదయం 9 గంటలకు క్రీడా పాఠశాలలో రిపోర్టు చేయాలని కార్యదర్శి సూచించారు.

● జిల్లాస్థాయి ఎస్‌జీఎఫ్ ఫుట్‌బాల్ ఎంపిక పోటీలు

జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం కరీంనగర్ జిల్లా స్థాయి అండర్-14 బాలబాలికల ఫుట్‌బాల్ ఎంపిక పోటీలను నిర్వహించనున్నారు. జిల్లా కేంద్రంలోని జ్యోతినగర్ సెయింట్ జాన్స్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం 1:30 గంటల నుంచి ఈ పోటీలను నిర్వహించనున్నామని కార్యదర్శి వేణుగోపాల్ తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు సంబంధిత ధ్రువపత్రాలతో హాజరుకావాలని ఆయన సూచించారు.

జాతీయ స్థాయి ఉషు పోటీలకు కొత్తపల్లి విద్యార్థి



శ్రీరాం

గంభీరావుపేట, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): గంభీరావుపేట మండలం కొత్తపల్లి జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి పి శ్రీరామ్ జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఉషు పోటీలకు ఎంపికయ్యాడు. సెప్టెంబరు 25,26,27 తేదీలలో మహబూబ్‌నగర్‌లో రాష్ట్ర స్థాయి ఉషు పోటీలను నిర్వహించారు. 40 కేజీల పోటీలో శ్రీరాం ప్రతిభ కనబర్చి బంగారు పతకం సాధించి జాతీయ స్థాయి ఉషు పోటీలకు ఎంపికయ్యాడు. ఈ నెల 28, 29, 30 తేదీలలో జమ్ము కశ్మీర్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. శ్రీరామ్ ను స్కూల్ గేమ్స్ జిల్లా సెక్రటరీ నర్ర శ్రీనివాస్‌రెడ్డి, ఉషు జిల్లా సెక్రటరీ, కోచ్ విక్రమ్, పాఠశాల పీడీ భాను అభినందించారు.

ఓయూ తెలుగు పాఠ్యప్రణాళిక సంఘం సభ్యుడిగా పత్తిపాక మోహన్



డాక్టర్ పత్తిపాక మోహన్

సిరిసిల్ల టౌన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ కవి, రచయిత, బాల సాహితీవేత్త, కేంద్ర సాహిత్య అకాడమీ బాలసాహితీ పురస్కార గ్రహీత డాక్టర్ పత్తిపాక మోహన్‌ను ఉస్మానియా విశ్వవిద్యాలయం పాఠ్య ప్రణాళిక సంఘం సభ్యుడిగా నియమిస్తూ శనివారం విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఉత్తర్వులు జారీ చేశారు. 1997 నుంచి దాదాపు దశాబ్దకాలం పాటు పత్తిపాక మోహన్ ఉమ్మడి కరీంనగర్ డిస్ట్రిక్ కన్సలెటివ్ కమిటీ సభ్యుడిగా, 14 సంవత్సరాలు వేములవాడ అగ్రహారం డిగ్రీ కళాశాల ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యుడిగా సేవలందించారు. కేంద్రీయ విద్యాలయం కమిటీ సభ్యునిగా, ఢిల్లీలోని ఆంధ్ర ఎడ్యుకేషనల్ సొసైటీ విద్యా సంస్థల ఎక్స్ అఫీషియోమెంబర్‌గా, హైదరాబాద్‌లోని ఆంధ్ర మహిళా సభ లిటరసీ హౌజ్ సలహా సంఘం సభ్యునిగా రెండు పర్యాయాలు పని చేసి ప్రశంసలు అందుకున్నారు. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఆధీనంలోని నేషనల్ బుక్ ట్రస్ట్ ఇండియా దక్షిణ ప్రాంత అధికారిగా, తెలుగు సంపాదకులుగా మోహన్ 2024 నుండి డిచ్‌పల్లిలోని తెలంగాణ విశ్వవిద్యాలయం బోర్డు ఆఫ్ స్టడీస్ సభ్యుని గా ప్రస్తుతం పనిచేస్తున్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం పాఠ్య ప్రణాళిక సంఘం సభ్యుడిగా పత్తిపాక మోహన్ నియామకం కావడం పట్ల సిరిసిల్ల మానసం అధ్యక్షుడు గెంట్యాల భూమేష్, గౌరవ అధ్యక్షుడు టీవీ నారాయణ, సభ్యులు కందేపి రాణిప్రసాద్, ఆడెపు లక్ష్మన్, ఎలగొండ దేవానందం, చిట్నెన కిరణ్‌కుమార్, అంకారపు రవి, గణేష్, వంశీ, అనిత, కామరపు శ్రీనివాస్ అభినందనలు తెలిపారు.

అర్బన్ బ్యాంకు ఎన్నికల బరిలో 54 మంది

● ఎస్సీ డైరెక్టర్ స్థానానికి ఎనిమిది మంది పోటీ ● రెండు మహిళా పోస్టులకు ఐదుగురు

● తొమ్మిది జనరల్ స్థానాలకు 41 మంది

కరీంనగర్ టౌన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంకు పాలకవర్గ ఎన్నికల్లో నామినేషన్ల ఉపసంహరణ అనంతరం 54 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఒక ఎస్సీ, ఎస్టీ డైరెక్టర్ పదవి కోసం ఎనిమిది పోటీ పడగా, రెండు మహిళా స్థానాలకు ఐదుగురు, తొమ్మిది జనరల్ డైరెక్టర్ స్థానాలకు 41 మంది పోటీ పడుతున్నారు. 12 డైరెక్టర్ల పదవుల కోసం నిర్వహించే ఎన్నికల్లో పోటీచేసేందుకు 59 మంది నామినేషన్లను వేయగా, శనివారం జరిగిన నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియలో ఐదుగురు అభ్యర్థులు తమ నామినేషన్లు ఉప సంహరించుకున్నారు. దీనితో 54 మంది పోటీలో ఉన్న వారి పేర్లతో తుదిజాబితాతో పాటు ఎన్నికల గుర్తులను కేటాయించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జగిత్యాల డీసీవో సీహెచ్ మనోజ్‌కుమార్ తెలిపారు.

- ఎస్సీ ఎస్టీ డైరెక్టర్ స్థానానికి అనంతరాజు మన్నె, అసిసిరి ఆనంద్, అలుగు విద్యాసాగర్, బత్తుల రాజ్‌కుమార్, ముషీరాబాద్ లింగరాజు, లింగంపల్లి శ్రీనివాస్, లింగంపల్లి సత్యనారాయణ, సరిళ్ల రతన్ ప్రసాద్ పోటీ పడుతున్నారు.

- రెండు మహిళా డైరెక్టర్ పోస్టులకు కంజర్ల రేణుక, దామెర శ్రీలత, ముద్దసాని శ్వేత, మునిపల్లి ఫణిత, వరాల జ్యోతి పోటీలో ఉన్నారు.

- జనరల్ స్థానాలకు అక్కినపల్లి కాశీనాథం, అనురాసుకుమార్, ఇ లక్ష్మణ్‌రాజు, ఇరుమల్ల మల్లేశం, ఉయ్యాల ఆనందం, ఎడబోయిన శ్రీనివాస్‌రెడ్డి, ఎలగందుల మునీందర్, కన్న సాయి, కర్ర రాజశేఖర్, కస్తూరి శ్రీనివాస్‌ప్రసాద్, కూసరి అనిల్‌కుమార్, కైలాస్‌నవీన్, గడ్డం విలాస్‌రెడ్డి, గాదె కార్తీక్‌సాయి పోటీచేస్తున్నారు. గుండ కిషన్, చింతల కిషన్, చిందం శ్రీనివాస్, జంపాల నర్సయ్య, తాటికొండ భాస్కర్, తాడ వీరారెడ్డి, తిరుమణి కరుణాకర్, దేశ వేద్రాద్రి, నాగుల సతీష్, నార్ల శ్రీనివాస్, పాక సురేశ్, బండి ప్రశాంత్ దీపక్, బాశెట్టి కిషన్, బొమ్మరాతి సాయికృష్ణ, మంగి రవీందర్, మహ్మద్ కలీంఖాన్, మహ్మద్ సమియోద్దీన్, ముప్పిడి సునీల్, మూల వెంకటరవీందర్‌రెడ్డి, మహ్మద్ బబ్లూ, లక్కిరెడ్డి కిరణ్‌కుమార్, లుక్క రాజేశం, వజీర్ అహ్మద్, వుమ్మెంతుల శ్రీనివాస్‌రెడ్డి, వొడ్నాల రాజు, సయ్యద్ ముజీబ్‌హుస్సేన్, సాయిల్ల రాజమల్లయ్య పోటీలో ఉన్నారు.

ప్రభుత్వ భూమి కబ్జాకు యత్నం

తంగళ్లపల్లి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): తంగళ్లపల్లి మండలం మండేపల్లి గ్రామ శివారులోని ప్రభుత్వ భూమిని గుర్తు తెలియని వ్యక్తులు కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని గ్రామస్థులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఆర్‌ఐ దినేష్, రెవెన్యూ సిబ్బంది గ్రామస్థులతో కలిసి కబ్జాకు గురైన భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ భూమి కబ్జాకు గురికాకుండా చూడాలని మొక్కలు నాటిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

నేటి నుంచి హెచ్‌సీఏ లెవెల్ క్రికెట్ లీగ్ మ్యాచ్‌లు

● అల్గునూరులో ప్రారంభం కానున్న క్రికెట్ మైదానం

కరీంనగర్ స్పోర్ట్స్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏ డివిజన్ వన్డే లీగ్ కం నాకౌట్ క్రికెట్ పోటీల్లో భాగంగా కరీంనగర్‌లో క్రికెట్ మ్యాచ్‌ను ఆదివారం నిర్వహించనున్నారు. జిల్లా కేంద్రానికి సమీపంలోని అల్గునూరులో కరీంనగర్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సౌజన్యంతో నూతనంగా నిర్మించిన వెలిచాల జగపతిరావు మెమోరియల్ క్రికెట్ గ్రౌండ్ అకాడమీలో ఈ మ్యాచ్‌ను నిర్వహించనున్నారు. ఈ మ్యాచ్‌లో భాగంగా కంబైన్డ్ డిస్ట్రిక్ట్ జట్టుతో దక్కన్ వండర్స్ జట్టు తలపడనుంది. దీంతో గత కొన్ని సంవత్సరాలుగా జిల్లా క్రికెట్ క్రీడాకారులు, క్రీడాభిమానులు ఎప్పుడు ఎప్పుడు అని ఎదురుచూస్తున్న క్రికెట్ మైదానం కల నెరవేరనుంది. ఆదివారం ఉదయం 9 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభం కానుంది. అలాగే సోమవారం మరో మ్యాచ్ కంబైన్డ్ డిస్ట్రిక్ట్ జట్టుతో బడ్డింగ్ స్టార్స్ జట్టు తలపడనుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోనే మొదటిసారిగా ఇతర జిల్లాలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఈ పోటీలను కరీంనగర్‌లో నిర్వహించడం విశేషం. కొన్ని సంవత్సరాలపాటు జిల్లా క్రికెట్ అసోసియేషన్‌కు అధ్యక్షులుగా ఉండి ఉమ్మడి జిల్లాలో క్రికెట్ క్రీడాభివృద్ధికి కృషి చేసిన వెలిచాల జగపతిరావు పేరును ఈ క్రికెట్ మైదానానికి పెట్టారు. త్వరలో క్రికెట్ మైదానాన్ని పూర్తిస్థాయిలో నిర్మించి మైదానంలో పెవిలియన్ కూడా ఏర్పాటు చేయనున్నామని జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు వి ఆగంరావు, ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు, సంఘ ప్రతినిధులు కే మహేందర్‌గౌడ్, పి మనోహర్‌రావు, శ్రావణ్ తెలిపారు.



అల్గునూరులో నూతనంగా ఏర్పాటు చేసిన క్రికెట్ స్టేడియం

పోలీస్‌స్టేషన్ సమీపంలో ఇరువర్గాల ఘర్షణ

- పంచాయితీలో పరస్పర దాడులు

కోరుట్ల, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): కోరుట్ల పోలీస్ సర్కిల్ కార్యాలయం సమీపంలో శనివారం విడాకుల పంచాయితీ విషయంలో ఇరు వర్గాలు పరస్పరం ఘర్షణ పడ్డాయి. కథలాపూర్ మండలం చింతకుంట గ్రామానికి చెందిన యువతికి రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన యువకుడితో పెద్దల సమక్షంలో ఆరు నెలల క్రితం వివాహం జరిగింది. పెళ్లయిన నెల రోజుల నుంచి దంపతుల మధ్య గొడవలు జరగ్గా భార్య కథలాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దంపతులకు కోరుట్ల సర్కిల్ కార్యాలయంలో సీఐ సమక్షంలో పలుమార్లు కౌన్సెలింగ్ నిర్వహించారు. అయినప్పటికీ దంపతుల మధ్య సయోధ్య కుదరకపోవడంతో ఇరువర్గాలకు చెందిన పెద్ద మనుషులు పంచాయితీ నిర్వహించారు. దంపతులు విడిపోవడానికి నిశ్చయించుకోవడంతో వారి అభిప్రాయాన్ని పెద్ద మనుషులు శనివారం పోలీసులకు తెలియజేసి స్టేషన్ నుంచి బయటకు వచ్చారు. అనంతరం అమ్మాయి, అబ్బాయి తరపు వారు ఒకరినొకరు దూషించుకుంటూ గొడవకు దిగడంతో కాసేపు ఆ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. వెంటనే తేరుకున్న పెద్ద మనుషులు ఇరువర్గాలను సముదాయించారు.

ధర్మపురిలో ఘనంగా గోదావరి హారతి

ధర్మపురి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం పురస్కరించుకొని ధర్మపురి వద్ద గోదావరి హారతి కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ వేదపండితులు, అర్చకులు గోదావరి నది వరకు శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం ఆలయ వేదపండితులు బొజ్జ రమేష్‌శర్మ మంత్రోచ్చరణల మధ్య అర్చకులు లోకక్షేమార్థం గోదావరి వద్ద విశేష పూజలు జరిపారు. కార్యక్రమంలో ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, ఆల య ధర్మకర్తల మండలి చైర్మన్ జక్కు రవీందర్ పాల్గొన్నారు.



ధర్మపురి వద్ద గోదావరి హారతి



ధర్మపురి వద్ద గోదావరిలో దీపాలు వదులుతున్న మహిళలు

● భక్తుల కార్తీక పూజలు

ధర్మపురి క్షేత్రంలోని లక్ష్మీ నృసింహస్వామి, అనుబంధ ఆలయాల్లో శనివారం భక్తుల రద్దీ పెరిగింది. అనేక మంది మహిళలు నదిలో కార్తీక దీపాలు వదిలారు. భక్తులు అభిషేకాది పూజలు, కుంకుమార్చన, నరసింహ హోమం, స్వామి వారల నిత్య కల్యాణం జరిపించి పూజలు చేశారు. యమ ధర్మరాజు ఆలయం వద్ద గండ దీపంలో నూనె పోసి భక్తి శ్రద్ధలతో పూజలు జరిపారు. శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద నాగ దేవతకు, రావి చెట్టు అంజనేయ స్వామి వారికి అర్చకులు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ జక్కు రవీందర్, ఆలయ ఉపప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, పాలెపు ప్రవీణ్‌కుమార్‌శర్మ పాల్గొన్నారు.

● భీమన్న ఆలయంలో కార్తీక దీపోత్సవం

వేములవాడ కల్చరల్: వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి క్షేత్రంలో కార్తీక మాసం పురస్కరించుకుని శనివారం సామూహిక దీపోత్సవం నిర్వహించారు. స్థానిక భీమన్న ఆలయానికి వచ్చిన భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఓం, స్వస్తిక్, లింగాకృతిలో దీపాలను వెలిగించారు. పూలతో అందంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సేవా సమితి సభ్యులు ఆలపించిన భక్తి గీతాలు, భజన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

● కొండగట్టులో భక్తుల రద్దీ

మల్యాల: కొండగట్టు ఆంజనేయ స్వామి సన్నిధిలో శనివారం భక్తుల రద్దీ కనిపించింది. ఆలయంలో స్వామి వారికి మొక్కులు చెల్లించుకొని బేతాళుడు, రాముల వారి వద్ద కూడా పూజలు చేశారు. ఆలయంలో అర్చకులు స్వామి వారికి అభిషేకాలు, నిత్య పూజలు జరిపారు.



వేములవాడ భీమన్న ఆలయంలో కార్తీక దీపాలను వెలిగిస్తున్న భక్తులు



కొండగట్టులో అంజన్న దర్శనానికి క్యూలైన్‌లో వస్తున్న భక్తులు

క్రీడలతో విద్యార్థులకు ఎన్నో ఉపయోగాలు

- అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి. నరేందర్‌రెడ్డి

కరీంనగర్ స్పోర్ట్స్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): క్రీడల ద్వారా విద్యార్థులకు ఎన్నో ఉపయోగాలు ఉంటాయని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం నగరంలోని భగత్‌నగర్ స్వదేశ్ షూటింగ్ స్పోర్ట్స్ అకాడమీలో 69వ ఎస్‌జీఎఫ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి ఎయిర్ రైఫిల్ షూటింగ్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో ఒత్తిడి నుంచి ఉపశమనం పొందుతారని, తద్వారా విజయ అవకాశాలు మెరుగుపర్చుకోవచ్చని అన్నారు. విద్యార్థులకు విద్యారంగంతోపాటు క్రీడారంగంలో నైపుణ్యం పొందే విధంగా ప్రోత్సాహం అందించాలన్నారు. క్రీడారంగంలో నైపుణ్యం పొందడానికి కావాల్సిన వనరులను సమకూర్చి నిష్ణాతులుగా చేయాలని సూచించారు. తల్లిదండ్రులు సైతం పిల్లలకు వారికి ఇష్టమైన క్రీడలో శిక్షణ ఇప్పించి వివిధ స్థాయిలో నిర్వహించే పోటీలకు ప్రాతినిధ్యం వహించే విధంగా ప్రోత్సాహం అందించాలని కోరారు. క్రీడారంగంలో కరీంనగర్ జిల్లా రాణించడం శుభపరిణామమని, క్రీడారంగ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా చేయూతనిస్తున్నదని అన్నారు. కార్యక్రమంలో స్వదేశ్ షూటింగ్ స్పోర్ట్స్ అకాడమీ డైరెక్టర్ అరుణ్ తేజ, పీఈటీలు, పీడీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.



రైఫిల్ షూటింగ్ పోటీలను ప్రారంభిస్తున్న డాక్టర్ వి.నరేందర్ రెడ్డి

ధాన్యం ఆరబోస్తూ రైతు హఠాన్మరణం



సత్యం (ఫైల్)

ఎల్లారెడ్డిపేట, అక్టోబరు25(ఆంధ్రజ్యోతి): కొనుగోలు కేంద్రానికి ధాన్యం తరలించి ఆరబోస్తుండగా ఓ రైతు అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల కథనం మేరకు.. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లబొప్పాపూర్ గ్రామానికి చెందిన రైతు నిమ్మల సత్యం(50) తనకున్న రెండున్నర ఎకరాల్లో వరి సాగు చేశాడు. వారం రోజుల కిందట పైరును కోసి స్థానిక కొనుగోలు కేంద్రానికి తరలించాడు. శనివారం ధాన్యం ఆరబోస్తుండగా ఒక్కసారిగా కుప్పకూలాడు. అక్కడే ఉన్న రైతులు చేరుకోవడతో అప్పటికే ప్రాణం వదిలాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఘటన స్థలానికి చేరుకున్నారు. సత్యం మరణ వార్త తెలుసుకున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు రేపాక రామచంద్రారెడ్డి, స్థానిక నాయకులు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతుడికి భార్య కృష్ణవేణి, కొడుకు స్వరణ్‌వికాస్, కూతురు విశ్వచరణి , తల్లి బాలవ్వ ఉన్నారు. రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరారు.

న్యాయపరమైన సేవలను వినియోగించుకోవాలి

- సివిల్ ప్రొటెక్షన్ లీగల్ సర్వీసెస్ జాతీయ అధ్యక్షుడు అబ్దుల్ కరీం



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

సిరిసిల్ల టౌన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : జిల్లా ప్రజలు న్యాయపరమైన సేవలను వినియోగించుకోవాలని సివిల్ ప్రొటెక్షన్ లీగల్ సర్వీసెస్ జాతీయ అధ్యక్షుడు అబ్దుల్ కరీం అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో సివిల్ ప్రొటక్షన్ లీగల్ సర్వీసెస్ జిల్లా సమావేశం జరిగింది. సివిల్ ప్రొటక్షన్ లీగల్ సర్వీసెస్ జిల్లా సభ్యులకు గుర్తింపు కార్డులను అబ్దుల్ కరీం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ కరీం మాట్లాడారు. నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ యాక్ట్ 1987 ప్రకారం రాష్ట్ర, జిల్లా అథారిటీ సహకారంతో సివిల్ ప్రొటెక్షన్ లీగల్ సర్వీసెస్‌ను నడిపిస్తున్నామన్నారు. జిల్లాలో శనివారం పూర్తి కమిటీ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. జిల్లా ప్రజలు న్యాయపరమైన సేవలను వినియోగించుకోవచ్చునన్నారు. అనంతరం ఏ బిగ్ ఎస్ టూ లైఫ్ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా సభ్యులు లాల్ మహమ్మద్, అనుముల శ్రీకాంత్‌రెడ్డి, పెద్దమల్ల శ్రావన్‌కుమార్, ఉడుగల సురేందర్, పెంజర్ల సందీప్, సుద్దమల్ల శ్రీనివాస్, పాల్గొన్నారు.

సదరం శిబిరాలను నిర్వహించాలి

- ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న వారికి సమాచారం అందించాలి - సెర్ప్ సీఈవో దివ్యదేవరాజన్

సిరిసిల్ల కలెక్టరేట్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో క్రమం తప్పకుండా సదరం శిబిరాలను నిర్వహించడంతో పాటు ఆన్‌లైన్ చేసుకున్న వారందరికి సమాచారం ఇవ్వాలని సెర్ప్ సీఈవో దివ్యదేవరాజన్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో శనివారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో హైదరాబాద్ నుంచి సెర్ప్ సీఈవో దివ్యదేవరాజన్ సదరం శిబిరాలతో పాటు ఆసుపత్రుల్లో పరీక్షల కేంద్రాలల్లో వసతులపై ఇన్‌చార్జ్ కలెక్టర్ గరిమా అగర్వాల్‌తోపాటు జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడుతూ సదరం శిబిరాలు క్రమంతప్పకుండా నిర్వహించాలని ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్న వారందరికి సమాచారం అందించి వారందరూ శిబిరాలకు హాజరయ్యేలా చూడాలన్నారు. అర్హులైన వారికి సదరం సర్టిఫికెట్‌లను అందించేలా చూడాలని ఆదేశించారు. అన్ని వైద్య కళాశాలలు, ఆసుపత్రుల్లో వైకల్య నిర్ధారణ పరీక్షలు నిర్వహించే కేంద్రాల్లో వసతులు కల్పించాలని సూచించారు. భవనాలు, పర్నిచర్, ఇతర సౌకర్యాలు కోసం నిధులు ప్రభుత్వం మంజూరుచేస్తుందని అధికారులు ఏర్పాట్లు పూర్తిచేయాలన్నారు. వైకల్య నిర్ధారణ పరీక్షల కోసం అవసరమైన వైద్యులను నియమించుకోవాలని కోరారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్నవారందరికి వెంటనే నిర్ధారణ శిబిరాలను నిర్వహించాలని అదేశించారు. వైకల్య నిర్ధారణ పరీక్షలు, యూడీ ఐడీ కార్డుల జారీలో రాజన్న సిరిసిల్ల జిల్లా రెండవ స్థానంలో ఉందన్నారు.


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఇన్‌చార్జి కలెక్టర్, అధికారులు

జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేస్తాం..

ప్రభుత్వ అదేశాలకు అనుగుణంగా వైకల్య నిర్ధారణ పరీక్ష కేంద్రాల్లో వసతులు కల్పిస్తామని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్ తెలిపారు. శిబిరాల సమాచారం దరఖాస్తుదారులకు చేరవేస్తామని వివరించారు. అప్లికేషన్‌లను పెండింగ్‌లో లేకుండా అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్‌డీవో శేషాద్రి, అదనపు డీఆర్‌డీవో శ్రీనివాస్, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్, డీసీఎం వంగ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి కలెక్టర్‌కు రాజన్న ప్రసాదం..

సిరిసిల్ల కలెక్టరేట్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : ఇన్‌చార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్‌ను కలెక్టరేట్‌లో శనివారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానం ఈవో ఎల్ రమాదేవి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజన్న ప్రసాదాన్ని అందజేయగా, అర్చకులు ఆశీర్వదించి సన్మానించారు.


ఇన్‌చార్జి కలెక్టర్‌కు ప్రసాదం అందజేస్తున్న ఈవో

దేవాదాయ శాఖ కమిషనర్‌ను కలిసిన ఈవో..

వేములవాడ కల్చరల్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర దేవదాయ, ధర్మదాయశాఖ నూతన కమిషనర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఐఏఎస్ అధికారి ఎస్.హరీష్‌ను రాజన్న ఆలయ ఈవో రమాదేవి మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. హైదారాబాద్ బొగ్గులకుంటలోని దేవాదాయ శాఖ కార్యాలయంలో శనివారం కమిషనర్‌ను కలిసి రాజన్న ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం ఇవ్వగా ఈవో రమాదేవి శ్రీస్వామి వారి శేషవస్త్రాలు రాజన్న ప్రసాదాన్ని అందజేసినట్లు పేర్కొన్నారు.

మహాసభలను విజయవంతం చేయాలి

ఇల్లంతకుంట, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి) : సీఐటీయు జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని నాయకుడు సావనపెల్లి మల్లేశం కోరారు. మండలంలోని ముస్కానిపేట గ్రామంలో జిల్లా మహాసభల కరపత్రాన్ని శనివారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 28రంగాల కార్మికుల సమస్యల సాధన కోసం సీఐటీయూ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. జిల్లాకేంద్రంలో ఈనెల 29నుంచి మహాసభలు ప్రారంభం అవుతాయని తెలిపారు. ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని విమర్శించారు. పోరాటాల ద్వారానే కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. పవర్ లూం, ఆశ, గ్రామపంచాయతీ, మధ్యాహ్న భోజన నిర్వాహకులు, హమాలీ, డ్రైవర్ తదితర రంగాలకు చెందినవారు అధిక సంఖ్యలో పాల్గొనడం ద్వారా ప్రభుత్వానికి కార్మికుల సమస్యలపై అవగతం అవుతుందన్నారు. సమావేశంలో నాయకులు సావనపెల్లి ప్రభాకర్, కనుకయ్య, ఓరుగంటి తిరుపతి, మచ్చ స్వామి, రమేష్, రాజు, పర్శరాం తదితరులు పాల్గొన్నారు.

భక్తి మార్గంలో పయనించాలి

ఎల్లారెడ్డిపేట, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): ప్రజలు భక్తిమార్గంలో పయనించాలని బ్రహ్మశ్రీ గర్రెపల్లి మహేశ్వరశర్మ అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సత్సంగ సదనం వార్షికోత్సవాల్లో భాగంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని అన్నారు. సాటి ప్రాణులను ప్రేమించడం నేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో సత్సంగ సదనం అధ్యక్షుడు బ్రహ్మశ్రీ లక్ష్మారెడ్డి, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

జీవితాలను పాడుచేసుకోవద్దు

ఇల్లంతకుంట, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి) యువత వ్యసనాలకు బానిసలుగా మారి జీవితాలను పాడుచేసుకోవద్దని కమ్యూనిటీ ఎడ్యుకేటర్ జనార్దన్ సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ దేవరాజం అధ్యక్షతన శనివారం అవగాహన సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు నశాముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా కొనసాగుతున్న అవగాహన సదస్సులను వినియోగించుకోవాలన్నారు. డ్రగ్స్‌కు బానిసలు కావడం వల్ల వ్యక్తులతో పాటు కుటుంబాలు విచ్చిన్నిం అవుతాయన్నారు. ప్రతి ఒక్కరు మానసికంగా ధృడంగా ఉండి దేశాభి వృద్ధికి తోడ్పడాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

దళారుల చేతిలో రైతులు మోసపోవద్దు..


కొలనూరులో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎల్లయ్య


చంద్రగిరిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్

కోనరావుపేట, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య అన్నారు. కోనరావుపేట మండలం కొలనూరు సింగిల్ విండో పరిధిలోని కొలనూరు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, ప్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య, వైస్‌చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, ప్రజాప్రతినిధులు భాస్కర్, ప్యాక్స్ ఇంచార్జ్ రాములు, సీఈవో రాజేశం తదితరులు ఉన్నారు.

● తంగళ్లపల్లి : తంగళ్లపల్లి మండలం కస్బెకట్కూర్, గండిలచ్చపేట, ఓగులాపూర్ గ్రామాల్లో ఐకేపీ కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ నేరెళ్ల నర్సింగంగౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జల్గం ప్రవీణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పొన్నాల పర్శరాములు, కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ డైరెక్టర్ బండి దేవేందర్‌యాదవ్, నాయకులు పొన్నాల లక్ష్మణ్‌గౌడ్, జుపెల్లి రాజేశ్వర్ రావు, లింగాల భూపతి, జంగిటి అంజయ్య, కొత్త రవి తదితరులు పాల్గొన్నారు.

● వేములవాడ టౌన్ : వేములవాడ మండలం చంద్రగిరి గ్రామంలో శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు ప్రారంభించారు. మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహిళ సమాఖ్య అధ్యక్షురాలు ముత్త సంజన, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కత్తి కనుకయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పిల్లి కనుకయ్య గ్రామస్థులు ఉన్నారు.

అంబరాన్నంటిన ఫ్రెషర్స్ డే సంబరాలు


నృత్యం చేస్తున్న విద్యార్థినులు

సిరిసిల్ల టౌన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం విద్యార్థుల ఫ్రెషర్స్ డే సంబరాలు అంబరాన్నంటాయి. సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్వాగతం పలుకుతూ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో ఆటపాటలతో అలరించారు. ముఖ్యఅతిథి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వై శ్రీనివాస్ మాట్లాడారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఆత్మవిశ్వాసంతో అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయరఘునందన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బోరు మోటారు ప్రారంభం

ఎల్లారెడ్డిపేట, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామంలోని పోచమ్మ ఆలయం ఆవరణలో బోరు మోటారును స్థానిక బీజేపీ నాయకులు శనివారం ప్రారంభించారు. గ్రామంలోని ఆరో వార్డు, ఆలయానికి వచ్చే భక్తుల దాహార్తి తీర్చాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లామని పేర్కొన్నారు. సానుకూలంగా స్పందించిన ఆయన ఎంపీ నిధులను కేటాయించారని చెప్పారు. తాగు నీటి సమస్య తీరడంతో ప్రజలు, భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు తిరుపతిరెడ్డి, బాలయ్య, కార్తీకొరెడ్డి, రవి, పర్శరాములు, నర్సయ్య, శేఖర్, గోపి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ఎండిన చెట్టు

కోనరావుపేట, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : గ్రామపంచాయతీ భవనం ఎదుట ఒక చెట్టు ప్రమాదకరంగా ఎండిపోయి వంగి ఉంది. కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామపంచాయతీ ఎదుట ఓ చెట్టు ఎండిపోయి ప్రమాదకరంగా మారింది. వివిధ కారణాల వల్ల గ్రామపంచాయతీకి వస్తున్న లబ్ధిదారులు ప్రమాదకరంగా ఉన్న చెట్టును చూసి జంకుతున్నారు. ఎప్పుడు బిల్డింగ్‌పై పడిపోతుందని భయపడుతున్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది స్పందించి ప్రమాదకరంగా ఉన్న చెట్టును ప్రమాదం జరగక ముందే తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు.


మరిమడ్లలో ప్రమాదకరంగా ఉన్న చెట్టు

బాధిత కుటుంబాలకు పరామర్శ

ఎల్లారెడ్డిపేట, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లగొల్లపల్లిలో ఇటీవల మస్కట్ దేశంలో మృతి చెందిన యువకుడు ఆకుల శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి తల్లి రాజవ్వ అనారోగ్యంతో చనిపోగా బాధిత కుటుంబాలను కాంగ్రెస్ నాయకులు శనివారం పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని సూచించారు. ఏజీపీ కృష్ణ, నాయకులు నర్సయ్య, సాహెబ్, రాంరెడ్డి, రాజేందర్, బాబు, రాజుకుమార్, శ్రీనివాస్, భూపాల్‌రెడ్డి, బాల్‌రెడ్డి, భాస్కర్, పద్మారెడ్డి, సుధాకర్ తదితరులు ఉన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

చందుర్తి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : చందుర్తి మండలం జోగాపూర్‌లో ఇటీవల బావిలో పడి మృతిచెందిన మట్టెల తిరుపతి కుటుంబానికి పూర్వ విద్యార్థులు శనివారం ఆర్థిక సాయం అందజేశారు. గ్రామంలోని హైస్కూల్‌లో 2005-06లో పదవ తరగతి వరకు తిరుపతితో చదువుకున్న స్నేహితులు రూ.15 వేల నగదుతో పాటు 5వేల విలువగల నిత్యావసర సరుకులను మృతుని తల్లిదండ్రులు దేవయ్య, భాగ్యలకు కుటుంబానికి అందజేశారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

కోనరావుపేట, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించినప్పుడే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉంటాయని కోనరావుపేట వైద్యాధికారి వేణుమాధవ్ అన్నారు. కోనరావుపేట మండలం మరిమడ్ల ఏకలవ్య గురుకుల పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మాట్లాడారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతపై సూచనలిచ్చారు. ప్రిన్సిపాల్ రామసూరత్ యాదవ్, సూపర్‌వైజర్ రషీద్, సవైలాల్, గణేష్, ఆశా కళావతి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్ కుటుంబానికి న్యాయం చేయాలి

వేములవాడ టౌన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): ఆత్మహత్యకు పాల్పడిన అంగన్‌వాడీ టీచర్ కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ డిమాండ్ చేశారు. చందుర్తి మండలం సనుగుల గ్రామానికి చెందిన గొట్టె పరిమళ శనివారం ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రిలోని పరిమళ మృతదేహాన్ని పరిశీలించి నివాళులర్పించారు. ఈసందర్భంగా రమణ మాట్లాడుతూ ఆత్మహత్య చేసుకున్న పరిమళ కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగుమంటి ఎల్లారెడ్డి, ఎర్రవెల్లి నాగరాజు, తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులు, ప్లేట్లు పంపిణీ


స్పోర్ట్స్ దుస్తులు, ప్లేట్లను పంపిణీ చేస్తున్న ఎంఈవో రఘుపతి

సిరిసిల్ల టౌన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రం అంబేడ్కర్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులకు మండల విద్యాధికారి దూస రఘుపతి స్పోర్ట్స్ దుస్తులు, ప్లేట్లను వితరణ చేశారు. పాఠశాలకు చెందిన ఉపాధ్యాయురాలు శైలజ తన కూతురుకు ఎంబీబీఎస్‌లో సీటు రావడంతో రూ. 18 వేలతో పాఠశాలలోని 72మంది విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులు, మరో ఉపాధ్యాయురాలు పద్మ తమ అమ్మమ్మ జ్ఞాపకార్థంగా 72 మంది విద్యార్థులకు బహుమతిగా ఇవ్వగా మండల విద్యాధికారి రఘుపతి చేతులమీదుగా విద్యార్థులకు వితరణ చేయించారు.అనంతరం ఉపాధ్యాయురాలు శైలజను ఉపాధ్యాయులు సన్మానించారు. విద్యా కమిటీ చైర్ పర్సన్ ఎడ్ల అంజలి, ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, ఉపాధ్యాయులు పొలాస మల్లేశం, పరకాల రవీందర్ పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

ఇల్లంతకుంట, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ అనుమతి ఒక గ్రామానికి తీసుకొని మరో గ్రామానికి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను శనివారం పట్టుకున్నట్లు ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు. ఎస్సై వివరాల ప్రకారం తహసీల్దార్ కార్యాలయం నుంచి కందికట్కూర్ గ్రామానికి ఇసుకను తరలిస్తామని అనుమతి తీసుకొని ఇల్లంతకుంటకు వస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. పట్టుకున్న ఇసుక ట్రాక్టర్‌ను సీజ్‌చేసి డ్రైవర్ పబ్బతి శ్రీనివాస్, ట్రాక్టర్ యజమాని దొమ్మాటి అజయ్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

పోలీస్ బెటాలియన్‌లో ఓపెన్‌హౌస్..



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

సిరిసిల్ల రూరల్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శనివారం 17వ పోలీస్ బెటాలియన్‌లో ఓపెన్ హౌజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సిరిసిల్ల అర్బన్ పరిధిలోని సర్ధాపూర్‌లోని 17వ పోలీస్ బెటాలియన్‌లో శనివారం పట్టణంలోని తక్షశీల, శ్రీచైతన్య, చైతన్య భారతి పాఠశాలలకు చెందిన విద్యార్థులకు పోలీస్‌లు వినియోగించే ఆయుధాలు, పరికరాలు, కమ్యూనికేషన్‌లపై బెటాలియాన్ కమాండెంట్ ఎంఐ సురేష్ అవగాహన కల్పించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన రాష్ట్ర డిజాస్టర్ రెస్క్యూ ఫోర్స్ ఎస్‌డీఆర్‌ఎఫ్‌ల గురించి వాటి పని తీరుకు సంబంధించిన వివరాలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ జగదీశ్వరరావు, ఆర్ఐలు కుమారస్వామి, శ్యాంప్రసాద్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గాయపడిన కూలీలకు పరామర్శ

సిరిసిల్ల టౌన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : తేనెటీగల దాడిలో శుక్రవారం గాయపడి జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న కోనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన మహిళా కూలీలను ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకుడు అంగూరి రంజిత్ శనివారం పరామర్శించారు. ప్రభుత్వం బాధిత మహిళ కూలీలకు మెరుగైన వైద్య అందించాలని కోరారు.

పాముకాటుతో చిన్నారి మృతి

చందుర్తి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఆశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చేకుట రమేష్, సుమలత దంపతుల కూతురు వేదాన్షి (18 నెలలు) పాముకాటుతో మృతిచెందింది. శనివారం ఇంటి ముందు ఆడుకుంటుండగా పాము కాటువేసింది. ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందింది.

కాషాయ జెండా తొలగింపుపై బీజేపీ నిరసన

కోనరావుపేట, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : కాషాయ జెండాను తొలగింపుపై బీజేపీ నాయకులు కార్యాలయం నుంచి ర్యాలీగా వెళ్లి తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు మిరియాల బాలాజీ మాట్లాడుతూ నాగారం పొట్టి గుట్టపైన కాషాయ జెండాను దీపావళి రోజున తొలగించిన పంచాయతీ కార్యదర్శి అప్సానాను విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. కాషాయ జెండాను తొలగించడంపై హిందువులను అవమానపరిచే విధంగా ఉందని ఆరోపించారు. కాషాయ జెండాను తొలగించిన కార్యదర్శిని వెంటనే సస్పెండ్ చేయాలని అన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్, ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గొట్టె రామచంద్రం, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ, బైరగోని సురేష్ గౌడ్, పరుశురాములు, రాంరెడ్డి, మధు, శ్రీనివాస్, తీగల జయశ్రీ, జలంధర్, జింక వెంకటి, తీగల రవీంద్ర గౌడ్, దాసరి దేవరాజు, ముష్ఠం శ్రీనివాస్, తిరుపతి, మహేష్, అభిషేక్, లచ్చిరెడ్డి, విజయ్, రమేష్, శేఖర్, తిరుపతి, కృష్ణస్వామి పాల్గొన్నారు.


ఎంపీడీవో కార్యాలయం ఎదుట బైఠాయించిన బీజేపీ నాయకులు

విద్యారంగాన్ని విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..

- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అనిల్

సిరిసిల్ల టౌన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరిస్తుందని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనిల్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థుల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుర్ర రాకేష్, కార్యదర్శి మంద అనిల్‌కుమార్ మాట్లాడారు. భారత దేశంలో ఏఐఎస్ఎఫ్ పూరతన విద్యార్థి సంఘం 1936 ఆగస్టు 12న లక్నోలో స్థాపించబడిందన్నారు. దేశవ్యాప్తంగా విద్యార్థులలో దేశభక్తిని నింపుతూ వస్తోందన్నారు. విద్యా సంస్థలు ప్రారంభమై నెలలు గడుస్తున్న విద్యార్థులకు మౌళిక వసతులు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. దాదాపు రూ. 8వేల కోట్లు ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ పెండింగ్‌లో ఉండడంతో విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే డబ్బులు విడదల చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా ఖాలీలుగా ఉన్న డీఈవో, ఎంఈవో, ఉపాధ్యాయుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు కళాశాలలు, పాఠశాలలో ఫీజు నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలన్నారు. విద్యార్థులు ఎలాంటి సమస్యలు వచ్చిన ఏఐఎస్ఎఫ్ అండగా ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పెండల ఆదిత్య, విద్యార్థులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

ముస్తాబాద్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : నిరాటంకంగా కురుస్తున్న వర్షాలతో ధాన్యం తడిసి రైతులు ఆందోళన చెందుతున్నారని వెంటనే తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా సురేందర్‌రావు మాట్లాడుతూ ఇప్పటికే కొనుగోళ్లు ప్రభుత్వం చేపట్టిందని, ధాన్యం దళారులకు అమ్ముకొని రైతులు నష్టపోయారన్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు గిట్టుబాటు కోసం ఎదురుచూస్తుంటే అకస్మాత్తుగా కురుస్తున్న వర్షాలతో రైతులు ఆవేదన చెందుతున్నారన్నారు. రైతులపై చిత్తశుద్ధితో వెంటనే తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ కొనుగోళ్లను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ క్యాక్రమంలో పట్టణ శాఖ అధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడ్డి, మాజీ జిల్లా కోఆప్షన్ మెంబర్ ఎండీ సర్వర్‌పాషా, నాయకులు దబ్బెడ రాజు, బండి ఎల్లం, తాళ్ల రాజు, దొరగొల్ల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

పెరటి కోళ్ల పెంపకంపై అవగహన..

తంగళ్లపల్లి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): తంగళ్లపల్లి మండలం రాళ్లపేట గ్రామంలోని రైతులకు బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళా శాల అసోషియేట్ డీన్ సునీతదేవి, సహయ ఆచార్యులు డాక్టర్ మధుకర్‌రావు, డాక్టర్ సాయికుమార్, డాక్టర్ సతీష్, డాక్టర్ వెంకట్రామ్, యశస్వినీలు పెరటి కోళ్ల పెంపకంపై అవగహన కల్పించారు. ఈ సందర్భంగా అసోసియేట్ డీన్ మాట్లాడుతూ వ్యవసాయ ఆధారిత అనుబంధ చిన్నచిన్న పరిశ్రమలు కోళ్ల పెంపకం, పాడి, పట్టు పురుగుల, పుట్ట గొడుగులు పెంపకం వంటివి చేపట్టి లాభాలు పొందవచ్చని సూచించారు. అలాగే 5 వారాల వయస్సు ఉన్న రాజశ్రీ కోడిపిల్లలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చివరి సంవత్సరం విద్యార్థులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదులో మున్నూరుకాపులు పాల్గొనాలి

కోనరావుపేట, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : మున్నూరు కాపు సభ్యత్వ నమోదులో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్ కోరారు. కోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలో శనివారం మండల అధ్యక్షుడు కచ్చకాయల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాపులు 18 శాతం ఉంటారని అన్నారు. కానీ ప్రభుత్వం 13 శాతం ఉన్నట్లుగా గుర్తించిందని ఆరోపించారు. అందుకే ఈ సభ్యత్వ నమోదులో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మండల కాపు సంఘ భవనానికి నిధులు మంజూరుకి కృషి చేస్తానన్నారు. కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, కాపు సంఘం నాయకులు దండు విష్ణు, దేవేందర్, ఉప్పుల గంగయ్య, మల్లేశం, సాసాల గంగ రాజు, వేల్పుల రాజు, మంతెన శ్రీనివాస్, నారాయణ, గంగాధర్, మల్లన్న, బాదిలేని కనకయ్య, సుంకరిరెడ్డి, నాగరాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


మల్కపేటలో సభ్యత్వ నమోదును ప్రారంభిస్తున్న కొండ దేవయ్య